తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

శనివారం 01 నవంబర్ 2025 | పేజీలు : 8

### గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై

# ఉక్కుపాదం మోపాలి

**పెద్దవూర పోలీస్ స్టేషన్ ను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



**నల్లగొండ, అక్టోబర్ 31 (జనంసాక్షి)** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో పెద్దవూర,పోలీస్ స్టేషన్ ను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో పెద్దవూర పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి యస్.ఐని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, స్టేషన్ క్రైమ్ రికార్డ్, జనరల్ రికార్డ్స్లు తనిఖీ చేసి సాధారణంగా ఎక్కువగా నమోదైన కేసుల వివరాలు అడిగి మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిదిలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ వారి సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో మిగతా 2లో

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

**నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో"రన్ ఫర్ యూనిటీ" ప్రోగ్రాంలో భాగంగా 2కె రన్**

**దేశ సమగ్రత,ఐక్యత కోసం కృషి చేసిన గొప్ప దేశ భక్తుడు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..**




**నల్లగొండ, అక్టోబర్ 31 (జనంసాక్షి)** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో"రన్ ఫర్ యూనిటీ" ప్రోగ్రాంలో భాగంగా 2కె రన్ ప్రారంభించి పాల్గొన్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.. జాతీయ ఐక్యత దినోత్సవం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ పర్ యూనిటీ కార్యక్రమంలో బాగంగా 2కె రన్ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల నుంచి క్లాక్ టవర్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మిగతా 2లో

## వివాహిత మహిళ ఆత్మహత్య 5

## చదువుల తల్లి.. చేయూత కోసం ఎదురుచూపు



**మర్రిగూడ, అక్టోబర్ 31 (జనంసాక్షి)** మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన మర్రి పూజిత (డెంటల్ ద్వితీయ సంవత్సరం ) నల్గొండ జిల్లా కామినేని హాస్పిటల్ చదువుతున్నది. మరి పూజిత చిన్నతనంలోని తండ్రి మర్రి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు అయితే పూజిత తండ్రి మరణించినాడు మిగతా 2లో






## సర్దార్ వల్లభభాయ్ పటేల్ స్ఫూర్తితో
# యువత ముందుకు సాగాలి

**గిరిజన యువతకు వృత్తి శిక్షణతో ఉపాధి అవకాశాలు - జిల్లా కలెక్టర్**

**దేశ సమగ్రత, అభివృద్ధి దిశగా యువత కృషి చేయాలి**

5

# అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలు

**✧ ఏజెన్సీ ఏరియాలో మొదటిసారి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలు ✧ ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పాయం**

**మణుగూరు, అక్టోబర్ 31 (జనంసాక్షి):** రాష్ట్ర జాతీయస్థాయి క్రీడలు తెలంగాణ రాష్ట్రంలోని పినపాక నియోజకవర్గం లో నిర్వహించడం ఎంతో సంతోషకరమని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు....డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలబాలికల కబడ్డీ పోటీలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణలో పినపాక మండలంలో ఏడుళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 8,9,10 తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు.

**రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు:**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలు బాల బాలికల జట్లు పాల్గొంటాయి.ప్రతి జట్టులో 12 మంది క్రీడాకారులు, కోచ్ మేనేజర్లు ఉంటారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సుమారు 300 మంది క్రీడాకారులు 100 మంది రెఫరీలు,అలాగే జాతీయస్థాయి పోటీల్లో సుమారు 650 మంది క్రీడాకారులు పాల్గొంటారు. ఈ పోటీలు ప్రో కబడ్డీ మ్యాట్ పై పగలు, రాత్రి వేళల్లో ఫెడ్లైట్ల వెలుతురులో జరుగుతాయన్నారు.

**జాతీయస్థాయి పోటీలు:**

ఈ రాష్ట్రస్థాయి పోటీల నుంచి తెలంగాణ బాలబాలికల జట్టును ఎంపిక చేసి జాతీయస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది. ఇందులో గెలిచిన బాలురు కు 2026 జనవరి 7 నుండి 11 వరకు





జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడూళ్ళ బయ్యారం నందు ఆలాగే

# కార్మికులు అనుభవించే ప్రతిహక్కు ఏఐటీయూసీ కృషి ఫలితమే




మధిర, అక్టోబర్ 31 (జనంసాక్షి):
దేశంలో,రాష్ట్రంలో కార్మికులు,ఉద్యోగులు అనుభవించే ప్రతి హక్కు ఏఐటీయూసీ కృషి,పోరాట ఫలితమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఎ రహీం అన్నారు.శుక్రవారం సిపిఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మధిరలో ఘనంగా జరిగాయి. ఏఐటీయూసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిర పట్టణంలో ఆర్ వి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఏఐటీయూసీ స్తూపం వద్ద ఎంఏ రహీం ఏఐటీయూసి జెండాని ఆవిష్కరించారు.అనంతరం ఆ సంఘం మధిర డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎం ఏ రహీం మాట్లాడుతూ,పనిభద్రత,కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు, యాజమాన్యాల భాధ్యత అని,ఈ భాధ్యతను విస్మరించి పాలనా సాగిస్తు న్నారని అన్నారు.కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర సర్కార్ నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యా లకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు.పారిశ్రామిక వేత్తలకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహా ఈ దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి చేసింది శూన్యమని అన్నారు.కార్మికులు సమిష్టి ఉద్యమాలు, పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని, నూతన హక్కులు సాధించుకోవాలని,అందుకు కార్మికులను, ఉద్యోగులను చైతన్యవంతం చేసే భాధ్యత ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు,ఏఐటీయూసి మండల కార్యదర్శి ఊట్ల రామకృష్ణ, నాయకర్,ఎస్ కె కొండ, పాట యూనియన్ నేతలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలు

బాలికలకు మహారాష్ట్రలోని అహల్య నగర్ నందు జాతీయస్థాయి పోటీలు నిర్వహించబడతాయి.

**వసతి భోజన సదుపాయాలు:**
నవంబర్ 8 9 10 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడూళ్ళ బయ్యారం నందు జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని క్రీడాకారులకు అలాగే 2026 జనవరి 7 నుంచి 11 వరకు జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు, అధికారులకు వసతి ,భోజన సౌకర్యాలను కంది చారిటబుల్ ట్రస్ట్ ఏడూళ్ళ బయ్యారం వారి ఆధ్వర్యంలో కంది సుబ్బారెడ్డి నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఏజెన్సీ గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం లోని మారుమూల మండలమైన పినపాక మండలంలో రాష్ట్ర, జాతీయస్థాయి కబడ్డీ పోటీలను కేటాయించి నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలలో భారతదేశం లోని అన్నీ రాష్ట్రాల క్రీడా కారులు, కేంద్ర పాలిత ప్రాంతాల క్రీడాకారులు విచ్చేయుచున్నారు. వారందరికీ అధికారులు,నాయకులు ఈ ప్రాంత ప్రజలు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల అధికారులు, కంది సుబ్బారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్ ,పట్టణ అధ్యక్షుడు శివ సైదులు, మహిళా నాయకులు సౌజన్య, మానస, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు జెండా ఊపి ప్రారంభించి, పోలీస్ అధికారులు, సిబ్బంది,స్థానిక యువత, విద్యార్థిని విద్యార్థులు,ఇతర అధికారులు దాదాపు 500 మందితో కలిసి దేశ సమైక్యతను ప్రతిబింబించేలా ఉత్సాహంగా ఈ పరుగులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు సర్దార్ పటేల్ గారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, 550 కి పైగా సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయుటకు దృఢ సంకల్పంతో ఏలాంటి వత్తిడికి లొంగకుండా కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ అన్నారు. 150 వ జయంతి సందర్భంగా మనందరం ఆయన ఆశయాలను గుర్తు చేసుకుంటూ దేశ సమగ్రత, ఐక్యత దేశ భక్తితో కలిసి ఉంటూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాజశేఖర్ రెడ్డి,మహా లక్ష్మయ్య, జితేందర్ రెడ్డి, శ్రీను నాయక్,రఘువీర్ రెడ్డి ఆర్ ఐ లు సంతోష్, శ్రీను,సూరప్ప నాయుడు, హరిబాబు ఎస్సైలు సైదులు, గోపాల్ రావు,మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ ఎంపీడీవో గా రవికుమార్..



ఖమ్మం రూరల్, అక్టోబర్ 31(జనంసాక్షి) : ఖమ్మం రూరల్ మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గా కుసా రవికుమార్ శు క్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో ఎంపీడీవో గా ఎంపిక అయ్యారు. మొదటిసారిగా ఖమ్మం రూరల్ మండలంలో బాధ్యతలు చేపట్టిన రవికుమార్ కు మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



సూర్యాపేటలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శు క్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, నాయకులు.




## పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి

కల్లూరు అక్టోబర్ 31(జనం సాక్షి)
సమ సమాజ స్థాపన కోసం, విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా 23వ మహాసభలు నవంబర్ 4న సత్తుపల్లి పట్టణంలో జరిగే మహాసభలను విద్యార్థులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన వంగూరి వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కల్లూరు లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు మహాసభలు జయప్రదం చేయాలనిప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ. 1960 సంవత్సరంచివరిలో దేశంలో, ప్రపంచవ్యాప్తంగా వెల్లువలా వచ్చిన సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాతంత్ర, జాతి విముక్తి ఉద్యమాల ప్రభావంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా పిడిఎస్‌యూ ఆవిర్భవించింది అన్నారు. జార్జ్ రెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కొలశంకర్, చేరాలు, రంగవల్లి, వరహాలు, రమణయ్య, సాంబయ్య వంటి విప్లవ విద్యార్థి వీరులు విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్యా స్థాపన కోసం, సమానత్వ సమాజం కోసం తమ ప్రాణాలను అర్పించారన్నారు ప్రజాస్వామిక వాదులు, మేధావులు విద్యార్థులు మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి శశి కిరణ్ నాయకులు మానుదీప్, నీలోఫర్ లహరి, ఝాన్సీ, పావని,నాగేశ్వరి, రాజీవ్ గాంధీ రియ్యాజ్, రాంచరణ్ శ్రీనివాస్, మణికంఠ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి



మధిర, అక్టోబర్ 31 (జనంసాక్షి):
మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రి,భారతరత్న , ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 41 వ వర్ధంతిని పురస్కరించుకొని మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శుక్రవారం మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి ఆశయాలను కొనసాగించి బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, ముప్వ వెంకయ్య బాబు, పత్తేపరపు సంగయ్య, పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి అండర్ 17బాలబాలికలకబడ్డీ పోటీలకు ఎంపిక




పెనుబల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి)
పెనుబల్లి మండలం వి ఎం బంజర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో అండర్ 17మండల స్థాయి బాల, బాలికల కబడ్డీ పోటీలకు శుక్రవారం ఎంపికలు జరిగాయి, కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఎస్ సత్యనారాయణ ప్రారంభించారు, ఈ ఎంపిక కార్యక్రమాన్ని ఫిజికల్ డైరెక్టర్ బండి రాము నిర్వాహణలో జరిగింది, ఈ పోటీలలో మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి బాలికలు 32 మంది, బాలురు 35 మంది పాల్గొనగా ఈ పోటీలలో బాలికలు 12 మంది బాలురు 12 మంది క్రీడాకారులు ఎంపిక కావడం జరిగింది, కబడ్డీ సెల్కషన్స్ లో జడ్పీహెచ్ఎస్ వి ఎం బంజర్ తొ పాటు, చింతగూడెం, కోంద్రుపాడు లింగగూడెం, తాళ్లపెంట, కేజీబీవీ ఉప్పల చిలక, ఎం జె పి లంకపల్లి,ఎం జె పి సత్తుపల్లి, టీజీ ఆర్టబ్ల్యూఎస్ అడవి మల్లేల, టిజీ మోడల్ స్కూల్ టేకులపల్లి, రమేష్ సై స్కూల్ తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది, కార్యక్రమంలో పాఠశాలల ఇంచార్జి వివి రామారావు, పెనుబల్లి మండల అన్ని యాజమాన్య పాఠశాలల్లో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాత లింగాల చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టండి

### రైతులకు నష్టం వాటిల్లకుండా చూడండి : అధికారులను ఆదేశించిన శాసన సభ్యులు కోరం కనకయ్య





**కామేపల్లి,అక్టోబర్ 31 (జనంసాక్షి):** మండలంలోని పాత లింగాల చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన మండలంలోని పాత లింగాల చెరువుకట్టను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల ఈ చెరువు కట్ట క్రుంగటం జరిగిందని కట్టను తక్షణమే మరమ్మతులు చేపట్టి చెరువు క్రింద రైతులకు నష్టం వాటిల్ల కుండా చూసే విధంగా అధి .కారులు కృషి చేయాలని ఆదేశించారు. మండలంలో ఇరిగేషన్ అధికారులు అన్ని మండల పరిసరాలలో ఉన్న చెరువులు, కుంటలు పరిశీలించాలని ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

**పాత లింగాల చెరువు వాగు వరదలో కొట్టుకుపోయిన శవం లభ్యం**

**శ్రీనివాస్ మృతదేహానికి శాసనసభ్యులు కనకయ్య నివాళులు**

పాత లింగాల చెరువులో చేపల వేటకు వెళ్లి వరద ఉధృతికి గల్లంతై మృతి చెందిన గోవింద్రాల గ్రామ యువకుడు బానోత్ శ్రీనువాస్ పార్థీవ దేహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు ఓదార్చి అండగా ఉంటానని అన్నారు. వారి వెంట పతే మహమ్మద్.తోటకూరి శివయ్య ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము, రాంబాబు,లక్ష్మయ్య, స్థానిక రైతులు ఉన్నారు.

# గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలి

ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ పోలీసు అధికారులు ఆయా గ్రామాలకు ప్రతి రోజు సందర్శించి నేర నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు చేపట్టాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేర నియంత్రణ దొంగతనాల నివారకు స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, సిఐ శ్రీను నాయక్ పెద్దవూర యస్ఐ ప్రసాద్ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# కొండమల్లేపల్లిలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం:ఎస్ఐ అజ్మీరా రమేష్



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి):** దేశ రక్షణ, సమగ్రత కోసం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారత ప్రథమ హెూం శాఖ మంత్రి ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు ఆదర్శనీయమని ఎస్ఐ అజ్మీర రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం అంబేద్కర్ సర్కిల్ నుండి కొల్ ముంతల పహాడ్ గేట్ వరకు పోలీస్ సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యువత, స్థానిక ప్రజలతో కలిసి పటేల్ స్ఫూర్తిని యువతలో నింపే లక్ష్యంతో రన్ ఫర్ యూనిటీ మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధునిక అఖిల భారత సర్వీసుల వ్యవస్థను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని సివిల్ సర్వీసెస్ వ్యవస్థ దేశ పరిపాలనకు ఉక్కు చట్రం వంటిదని అన్నారు. 560కి పైగా స్వదేశీ సంస్థానాలను భారత యూనియన్ లో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చాలా కృషి చేశారన్నారు. అనంతరం పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# చదువుల తల్లి.. చేయూత కోసం ఎదురుచూపు

నుండి నానమ్మ తాతయ్య సంరక్షణలోనే ఉంటుంది. రెండు సంవత్సరాల నీట్ పరీక్ష రాసి. ర్యాంక్ సాధించగా కామినేని ఆసుపత్రిలో డెంటల్ సిటు పొందినది. నానమ్మ తాతయ్య సంరక్షణలో ఉన్న ఈ నిరుపేద విద్యార్థినికి చదువు కోవడం కోసం డబ్బులేక కనీసం హాస్టల్ ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నది నానమ్మ తాతయ్య కాయ కష్టం చేస్తూ చదివిస్తున్నారు. ఇంతకాలం నెట్టుకొచ్చిన వారు పూజతకు కనీసం చదువుకు. హాస్టల్ ఫీజుకూడా కట్టలేని పరిస్థితి లో ఉన్నందున ఈ విద్యార్థిని చాలా కష్టాలలో ఉన్నది. నిరుపేదైనా పూజిత చదువు ఆగిపోకుండా ఎవరైనా ఆదుకొని చదువుకోవట్టానికి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తుంనది..

# పాలకులు, పెట్టుబడిదారులు ప్రజలను మోసం చేస్తున్నారు

### పాలకుల మోసాలపై , కష్టజీవుల , కార్మికుల సమస్యల పరిష్కారకై ప్రజా సంస్కృతిని , కళారూపాలను విస్తృత పరుస్తాం

### అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జి. నాగయ్య




**భువనగిరి, అక్టోబర్ 31(జనం సాక్షి)** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై , మనువాద సంస్కృతిపై , కష్టజీవుల , కార్మికుల సమస్యల పరిష్కారంకై ప్రజా సంస్కృతిని , ప్రజా కళలను విస్తృత పరుస్తామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జి. నాగయ్య తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక రంగ కార్యకర్తల రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో నాగయ్య పాల్గొని మాట్లాడుతూ నాటి ప్రజా కళలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని కూలీ, భూమి, వివక్షత లాంటి సమస్యల పైన ప్రజలను కదిలించి పోరాటాల్లో ముందు నడిపినాయని అన్నారు. నేటి సమాజంలో నూతన ఆర్థిక విధానాలతో, సనాతన పద్ధతులతో పాలకులు, పెట్టుబడిదారులు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆ మోసాలపై ప్రజలు తిరుగుబాటు చేయకుండా సనాతన ధర్మం పేరుతో అణచివేస్తున్నారని, మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ విధానాలకు, పాలకుల మోసాలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించడానికి ప్రజా సంస్కృతిని, ప్రజా కలలను ముందుకు తీసుకపోయి పోరాడుతామని అందుకు వ్యవసాయ కూలీలు, కార్మికులు సంఘటితంగా ఐక్యంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర బాధ్యులు జి. రాములు మాట్లాడుతూ ప్రజా కలలు సంస్కృతి మానవుని దైనందిన జీవితంలో వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. నాటి సంస్కృతిని నేటి పాలకులు కలుషితం చేసి మూడ విశ్వాసాల వైపు ప్రజల్ని మళ్లిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ నవంబర్ 3,4 తేదీలలో హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని ఈ క్లాసులకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రధానంగా రాష్ట్రంలో భూమి, కూలీ, ఉపాధి సమస్యలు పెద్ద ఎత్తున ఉన్నాయని వాటిపై చర్చించి నవంబర్, డిసెంబర్, జనవరి మాసాలలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో పోరాటాలను రూపొందించి ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రామారావును కాంగ్రెస్ గుండాలు ఈరోజు చంపడాన్ని సంఘం రాష్ట్ర కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి మృతికి అంగం రాష్ట్ర కమిటీ తరపున సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, జిల్లాలకు సంబంధించిన పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, మల్లేశం, పాండు, ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### తహశీల్దార్ సరిత



**మునగాల, అక్టోబర్ 31 (జనంసాక్షి):** రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ పొందాలని తహశీల్దార్ సరిత, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో మునగాల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన రైతులు ఒక సంఘంగా ఏర్పడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ధాన్యం కొనుగోలు కేంద్రంను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సెంటర్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధన మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులను నమ్ముకొని మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏవో రాజు, ఏఈఓ మహిత, ఆర్ఐ. రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలే సామేలు, ఓరుగంటి రవి, కిషన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, ముస్కుల సైదిరెడ్డి, రణబోతు వీరారెడ్డి, మోహన్ రెడ్డి, సెంటర్ నిర్వాహకులు అజయ్ కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# తుపాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

**తేమ పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలి**

**రూ.30వేల పరిహారం అందించాలి : సీపీఐ(ఎం) నేత మూడ్ శోభన్**



**కారేపల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి):** తుఫాను ప్రభావంతో నష్టపోయిన బాధిత రైతులను ఆదుకోవాలని, నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సింగరేణి మండలంలోని ఉసిరికాయల పల్లిలో తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. నష్టపోయిన రైతులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూడ్ శోభన్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. రూ. వేలాది పెట్టుబడిన పెట్టిన రైతులు పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిని రైతులకు ఆర్థికంగా నష్టం పోతున్నారన్నారు. పత్తి చెట్టుమీదని తడిసి ముద్ద అయిందని, వరి నెలబారిన పడిందని తెలిపారు. రైతు ఎకరాకు రూ. 30వేల నుంచి రూ. 40 వేల పెట్టుబడి పెట్టారని వారికి తీరని వ్యధను తుపాన్ తీసుక వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి పంట నష్టాన్ని అంచానా వేయించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.30 వేల పరిహార అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిన పత్తి, ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వైరా డివిజన్ కమిటి సభ్యులు వజ్జా రామారావు, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, నాయకులు తేజవత్ చందర్, దాసరి సైదులు, భూక్యా వీరు తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లిలో ఘనంగా ఇందిర గాంధీ వర్ధంతి

కారేపల్లి, అక్టోబర్31(జనంసాక్షి): మాజీ దివంగత ప్రధానిఇందిరాగాంధీ వర్ధంతిని శుక్రవారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఇందిరాగాంధీ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం ఇందిరాగాంధీ ప్రాణాలర్పించారన్నారు. దేశ రక్షణ, అభివృద్ధికోసం దృఢమైన నిర్ణయాలు తీసుకొని ఉక్కు మహిళ మహిళగా పేరుగాంచారన్నారు. గరీబ్ హటావో, బ్యాంకుల జాతీయం, 20 సూత్రాలంటి విప్లవాత్మక చర్యలు చేపట్టి దేశాభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆత్మకమిటి డైరక్టర్ రాజ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు దారావత్ భధ్రునాయక్, పొలగాని శ్రీనివాస్, ఎండీ.హనీఫ్, వాంకుడోత్ గోపాల్, ఆదెర్ల రాములు, షఫీ, మసీద్‌పాషా, అజ్మీర నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**కారేపల్లి ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం**



**కారేపల్లి, అక్టోబర్31 (జనంసాక్షి) :** కేంద్ర లోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఏఐటీయూసీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకఅష్ణ అన్నారు. ఏఐటీయూసి 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని కారేపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్, సీతారాంపురం,మాదారం డోలమైట్ మైన్స్ లో నిర్వహించారు. ఈసందర్భంగా రావి శివరామకఅష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు ద్వారా కార్మిక హక్కులకు భంగం వాటిల్లుతుందని కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కులను పూర్తిగా కోల్పోతారన్నారు. కార్మిక సంఘాలనే లేకుండా చేయటం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు అప్పచెప్పే కుట్ర జరుగుతుందన్నారు. మాదారం డోలమైట్ ప్రయివేట్ పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిందేనన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి అసంఘటిత కార్మికుడికి రూ.26 వేలు వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు రాష్ట్రంలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని వారి సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, నాయకులు తాతా వెంకటేశ్వర్లు మండల సహాయ కార్యదర్శి చెన్నంశెట్టి భూషయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాసరావు, వద్దే వెంకటయ్య, ఏఐటీయూసీ నాయకులు జమ్మల కఅష్ణ, అమీర్, జానీ, బట్టు శ్రీనివాస్, చిప్పలపల్లి సాగర్, చిలుముల వీరయ్య, జి.రవి, కంసాని ఉపేందర్, ఎస్ కఅష్ణమూర్తి, వై శ్రీను, రేఖ ప్రసాద్, సందీప్, బాలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు లో ఘనంగా సునీత చిన్నతేరేజ్ అమ్మ దేవాలయ మహోత్సవ వేడుకలు

**కల్లూరు అక్టోబర్ 31(జనం సాక్షి)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పునీత చిన్నతేరేజ్ అమ్మ దేవాలయ 52వ మహోత్సవ వేడుకలను కల్లూరు విచారణ గురువులు రెవ. ఫా. సురేష్ జోషి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆటపాటతో సందడి చేస్తూ తిరుగులకు కల్లూరు విచారణ సంఘస్తులు, మర్యాదలం, యువకులు, సిస్టర్లు గురువులకు ఘన స్వాగతం పలికారు,.అనంతరం ప్రొవెన్షనల్ దివ్య బలి పూజను నిర్వహించి ప్రసంగించారు. తల్లి ప్రేమ గొప్పతనాన్ని మరియు తల్లి యొక్క విశేషాలను క్లుప్తంగా వివరించారు అనంతరం కల్లూరు విచారణ పరిధిలోని 10 గ్రామాల ప్రజలకు మహా అన్న ప్రసాదములను అందించారు . సాయంత్రం 6 గంటల నుండి అంబేద్కర్ నగర్లోని పురవీధులలో పునీత చిన్నతరేజమ్మ స్వరూపాన్ని, మరియమాత స్వరూపాన్ని, భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర- తెలంగాణ రాష్ట్రాల కౌన్సిలర్ రెవ. ఫా. ధనరాజ్, కల్లూరు సహాయ గురువులు రెవరెండ్ ఫాదర్ విజయ్, ఫాదర్ లు ఫ్రాన్సిస్, మ్యారియో, రాజు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ఆధ్వర్యంలో

# అవగాహన సదస్సు



**భువనగిరి,అక్టోబర్ 31(జనంసాక్షి)** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభమైన విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా భువనగిరిలోని భాగాయత్ పాఠశాలలో 'విజిలెన్స్ అండ్ షేర్డ్ రెస్పాన్స్‌బిలిటీ' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సి జి ఎస్ టి అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కోసంగి శ్రీనివాస్ ఐ ఆర్ ఎస్ ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి సి జి ఎస్ టి రేంజ్ అధికారి జయప్రకాశ్, ఉప్పల్ డివిజన్ సూపరింటెండెంట్లు తాతికొండ శ్రీనివాస్ రావు , కె. శ్రీధర్ , భువనగిరి సి జి ఎస్ టి ఇన్స్‌పెక్టర్ భినయ్ , టీటీపీఏ మాజీ సంయుక్త కార్యదర్శి, స్థానిక ఆడిటర్ గార్లపాటి నాగరాజు , భాగయత్ స్కూల్ హెడ్‌మాస్టర్ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**బోనకల్, అక్టోబర్ 31 (జనంసాక్షి):** స్థానిక బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ , ఎన్ఎస్ఎస్ చైర్మన్ శ్రీమతి నిళిని శ్రీ అధ్యక్షతన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమె విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత భారత దేశ భూభాగంలో 565 సంస్థానాలు స్వతంత్రంగా ఉండేవి వాటిల్లో హైదరాబాద్సం స్థానం విలీనం కాకుండా మొండికేసిన రాజ్యాల్లో ఒకటి.1948 లో ఆపరేషన్ పోలో పేరుతో సకాలంలో తీసుకున్నా నిర్ణయంతో పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానమును సంస్థానము నిజాం పాలన నుంచి విముక్తి కలిగించింది.ఈ నిర్ణయం కారణంగానే భారత దేశ సమైక్యత సాధ్యమైంది వ్యక్తిగత, ప్రాంతీయ ప్రయోజనాల కంటే, దేశ సమైక్యత, సమగ్రతే గొప్ప పని చాటచెప్పిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దర్శనీకత , అంచలమైన దేశభక్తి మనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. సర్దార్ ఉక్కు పట్టుదలతో ఒక దేశాన్ని నిర్మించారు చరిత్ర దీన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది, ఆయనను నవభారత నిర్మాతగా సంఘటిత కర్తగా కీర్తిస్తుంది. ఆధునిక ప్రజాస్వామ్య భారతదేశానికి పునాదులు వేయడానికి పటేల్ అవిశ్రాంతంగా కృషి చేశారు వ్యక్తిగత అభిప్రాయాలకన్నా దేశ సమైక్యత స్థిరత్వమే తనకు ముఖ్యమని ఆయన ఆచార్యులు చూపించారు. భారత ప్రభుత్వం గుజరాత్ లోని నర్మదా నది ఒడ్డున సర్దార్ సరోవరం డ్యాం ఎదురుగా నిర్మించిన ఐక్యత విగ్రహం, ఆయన కీర్తిని ప్రపంచాన్ని చాటి చెబుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహం 182 మీటర్ల ఎత్తులో నిర్మించడం జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ అతని జీవితం యువతరానికి స్ఫూర్తిదాయకం . సర్దార్ మరియు ఉక్కుమనిషి అనే బిరుదులు ప్రజలు ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఏ. మోహన్ మరియు అధ్యాపకులు జోనాథన్ బాబు, రాజేంద్ర కుమార్, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ఏ ఎం కృష్ణ, యు డి సి మదర్ సాహెబ్, ఎల్ డి సి జస్వంత్, రికార్డర్ అసిస్టెంట్ బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నామ ముత్తమ్మ మరణం బాధాకరం



**కోదాడ,( జనంసాక్షి):** మాజీ వార్డు సభ్యురాలు నామ ముత్తమ్మ మరణం చాలా బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం గణపవరంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మాకు అత్యంత సన్నిహితులని,వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ రెడ్డి ,ఇర్ల సీతారాం రెడ్డి, నరపరెడ్డి , సుమన్ రెడ్డి , పిడమర్తి బ్బులు , కత్తి హరిప్రసాద్ ,బండి సత్యం, కొండ నరసింహా రావు, కాసాని శ్రీను, చిన్న కోటయ్య కుర్రి వెంకన్న, పాల్గొన్నారు.

# సుదీర్ఘ పోరాటాల చరిత్ర ఏఐటీయూసీది

**టేకులపల్లి, అక్టోబర్ 31(జనంసాక్షి):** 106 సంవత్సరాల సుధీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో జెండా ఎగరవేసి కేక్ కట్ చేసి ఘనంగా స్వీట్లు పంచిన సిపిఐ నాయకులు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లానాయకులు గుగులోత్ రామ్ చందర్ మాట్లాడుతూ 106 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన సంఘం ఏఐటియుసిదని, ఆనాడు వేట్టి చాకిరికి దోపిడీకి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం ఆనాడు ఐక్యంగా బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఏఐటీయూసీగా లాజపతిరాయ్, ఎంఎన్ జోషి నాయకత్వంలో మొదటి మహాసభ జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు ఏఐటీయూసీ నాయకత్వంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించుకొని కార్మికులకు పని గంటలు, వేతన ఒప్పందం, రక్షణ, ఇన్సూరెన్స్, పిఎఫ్ గ్రాడ్యుయేట్, ప్రమాద భీమా పథకం, పెన్షన్ స్కీం ఇలా అనేక కార్మిక చట్టాలను సాధించుకున్న చరిత్ర ఏఐటియుసిది అన్నారు. సుదీర్ఘ పోరాటాలు చరిత్ర కలిగిన ఏఐటీయూసీలో ఉండడం గర్వంగా ఉందన్నారు. ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు చట్టాలను చేయాలని చూస్తుందని దీనిని కార్మికులు ఐక్యంగా ఇతనించాలని అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా 2025 డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగా నాగేంద్రబాబు, తేజావత్ మధు, ఈసం నరేష్, జాటోత్ భోజ్య, గుగులోత్ సోనీ, చింత దేవమ్మ, అరుణ,భారతి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



### డిస్టిక్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యూనిట్ ఆధ్వర్యంలో

# మెగా హెల్త్ క్యాంప్

**భువనగిరి, అక్టోబర్ 31(జనంసాక్షి)**

అంతర్జాతీయ యువజన దినోత్సవం 2025 లో భాగంగా తారక రామ్ నగర్ లో డిస్టిక్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యూనిట్ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ సాయి శోభ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పైన అవగాహన కల్పించారు అదేవిధంగా ప్రతి సంవత్సరము ఎయిడ్స్ మహమ్మారినీ నియంత్రించడం కొరకు చేపడుతున్నటువంటి కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో PODTT డాక్టర్ వీణ, డాక్టర్ నిరోషా, డాక్టర్ నితీషా, DAPCU డిస్టిక్ సూపర్వైజర్ సంపత్ అయ్యా, మరియు స్విడ్ స్వచ్ఛంద సంస్థ కే భాను కుమార్, ముత్యాలు, చంద్రమౌళి, నరసింహ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



### తుఫాన్ వల్ల పంట నష్టపోయిన

# రైతులను ఆదుకోవాలి

### బుర్ర శ్రీనివాస్. సిపిఎం మండల కార్యదర్శి

**తుంగతుర్తి అక్టోబర్ 31 (జనంసాక్షి)** తుఫాన్ వల్ల అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతుల పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో వర్షం పడడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంట పొలాలకు రూ.40వేల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలన్నారు. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పల్లా సుదర్శన్, సీపీఎం నాయకులు పాలబిందెల జానయ్య, బాలయ్య, వెంకటయ్య, రాములు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక ఉద్యమాల రథసారథి ఏఐటియుసి

### జి.రాజారామ్ ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ

**తుంగతుర్తి అక్టోబర్ 31 (జనంసాక్షి)** కార్మిక హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం చేయడంలో ఏఐటీయూసీ ముందు వరుసలో ఉంటుందని ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి రాజారాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాంలో ఏఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు సివిల్ సప్లై మేస్త్రి బొంకూరు ఎల్లయ్య జండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఏ ఐ టి యు సి పాత్ర మరవలేనిది అని అన్నారు. 1920 అక్టోబర్ 31వ తేదీన ముంబై నగరం లో నాడు స్వతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ తదితరులు నాయకత్వన ఏర్పాటు చేసుకున్న ఏఐటియుసి నాడు కార్మికులను సమీకరించి బ్రిటిష్ ముష్కరులను ఈ దేశం నుండి తరిమి కొట్టడంలో అదేవిధంగా పనిగంటలు తగ్గించాలని పోరాటంలో విజయాల అందించిన ఘనత ఏఐటియుసి ఉన్నదని అన్నారు స్వతంత్ర అనంతరం కార్మికుల సమస్యల పట్ల అన్ని వర్గాల కార్మికుల సమస్యల పై 105 సంవత్సరాలుగా సుదీర్ఘంగా పనిచేస్తున్న భారతదేశం ఏకైక సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు. పోరాట స్ఫూర్తితో మోడీ అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బొంకురి శ్యాంసుందర్ ఏఐటియుసి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి లు మాట్లాడుతూ ఏఐటియుసి అనునిత్యం కార్మికుల సంక్షేమం కోసం హక్కుల సాధన కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న సంఘం ఏఐటీయూసీ అని ఆ పోరాట స్ఫూర్తితో మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు పని భద్రత కల్పించాలని అదేవిధంగా లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాల్లో ఏఐటియుసి హమాలి నాయకులు మల్లెపాక వెంకన్న ,మల్లెపాక లక్ష్మయ్య టీ వీరస్వామి , మహేష్ ,నర్సయ్య, రమేష్ సురేష్ గడ్డం నరేష్ సతీష్,శ్రీను, నజీర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన యువతకు వృత్తి శిక్షణతో ఉపాధి అవకాశాలు - జిల్లా కలెక్టర్

## దేశ సమగ్రత, అభివృద్ధి దిశగా యువత కృషి చేయాలి..

# సర్దార్ వల్లభభాయ్ పటేల్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

సర్దార్ వల్లభభాయ్ పటేల్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో "సర్దార్ ఏ150 ఐక్యత పాదయాత్ర" కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని, కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మై భారత్ సంస్థ సమన్వయంతో దేశవ్యాప్తంగా సర్దార్ ఏ150 ఐక్యత మార్చ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు.దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు, దేశభక్తి భావనలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయని ఆయన తెలిపారు. విద్యార్థులలో ఐక్యతా స్ఫూర్తి పెంపొందించేందుకు వ్యాసరచన, వాదవివాదాలు, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారని కలెక్టర్ వెల్లడించారు.జిల్లా స్థాయిలో నవంబర్ 1 నుండి 15 వరకు మూడు రోజుల పాటు ఐక్యత పాదయాత్రలు, ఆరోగ్య శిబిరాలు, సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం పై ప్రసంగాలు, "ఆత్మనిర్భర్ భారత్" ప్రతిజ్ఞలు, సర్టిఫికేట్ ప్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన యువత %ఫ్త్రజూం://ఎఎఎఫ్త్రఘుతీఫ్.స్త్రశీజ.ఱఅ/జూఖస్త్రవం/బఅఫ్ఎ బిమ్ఖతీఎఫ్త్ర% వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా, నషాముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా యువత మత్తు పదార్థాల వ్యతిరేకంగా ముందుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో ఇప్పటికే విస్తృత అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు.అనంతరం కలెక్టర్ జిల్లాలో విద్యార్థులు మరియు యువకులను ప్రోత్సహించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ.. విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు జిల్లాలో "విత్తన సేకరణ కార్యక్రమం" చేపట్టినట్లు తెలిపారు. అశ్వాపురం ఎంపీపీ పాఠశాల విద్యార్థులు 40 రకాలుగా 400 కిలోల విత్తనాలను సేకరించడం అభినందనీయమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని పాఠశాలల్లో చేపట్టి, పర్యావరణ సంరక్షణకు విద్యార్థులను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు.మారుమూల గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హైదరాబాద్‌లోని ఎన్ఎస్టీ సంస్థ ద్వారా ఫర్నిచర్ తయారీ రంగంలో మూడు నెలల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసిన ఎనిమిది మంది యువకులు ప్రస్తుతం రూ.15 వేల వేతనంతో ఆరు నెలల అప్రెంటిస్‌షిప్ పొందుతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన 18 నుంచి 30 ఏళ్ల వయస్సు గల నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ నుండి రెండవ విడత శిక్షణ కార్యక్రమానికి అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు , శిక్షణ సమయంలో వసతి, భోజనం, రిజిస్ట్రేషన్ సౌకర్యాలు ప్రైవేటు సంస్థల సహకారంతో ఉచితంగా కల్పించబడతాయని తెలిపారు. మొదటి విడతలో గిరిజన యువకులకు ప్రాధాన్యత ఇచ్చినట్లు, రెండవ విడతలో కూడా వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందని, ఇతర అర్హులైన యువత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వారికి కూడా విడతల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా యువత వృత్తి నైపుణ్యంతో స్వయం ఆధారంగా నిలబడి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అలాగే, జిల్లా ప్రజల ఆర్థిక అభివృద్ధికి చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం వంటి యూనిట్లు ఫలితవంతంగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి యూనిట్లను మరింత మంది స్థాపించి ఆర్థికంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.అనంతరం ఐక్యత ర్యాలీ కి సంబంధించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.

## పోచంపల్లిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి):** సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమగ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులతో కలిసి 2కే రన్ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జ్యోతి విద్యార్థులకు జాతీయ ఐక్యత సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ ధనుంజయ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుల్ స్వామి గౌడ్, కిరణ్ యాదవ్, అనుష, కాలేజీ ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయ అభివృద్ధి కమిటీ కొరకు
## దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయ అభివృద్ధి కమిటీ కొరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయ కార్యనిర్వాహణ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం 20 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలని, నల్లగొండలోని బిఎస్ఎన్ఎల్ బిల్డింగ్ లో గల సహాయ కమిషనర్ కార్యాలయం నందు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు.





## దేశ ఐక్యత కోసం ర్యాలీ నిర్వహించిన పోలీసులు

**మునగాల, అక్టోబర్ 31 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం వల్లభాయ్ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలలో భాగంగా జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మునగాల పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించి అనంతరం ఫ్లైఓవర్ దగ్గర హాజరైన ప్రజలు, పిల్లలనుద్దేశించి మాట్లాడారు. మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమైక్యత కోసం వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను గుర్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్, ఎస్సై బి. ప్రవీణ్ కుమార్, ప్రజ్ఞ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, సామాజిక కార్యకర్త సైదులు, గ్రామ యువత, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్





**సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 31. (జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన వడ్డేపల్లి లింగమ్మ, కంకణాలగూడెం గ్రామానికి చెందిన సిరిపంగి సర్వమ్మ వీరు ఇద్దరు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనే విషయం ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఛైర్మన్ భాస్కర్ కు తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించి ఇద్దరికీ నెల రోజులు సరిపడా మందులు ఇప్పించడం జరిగింది. ఈ మెడిసిన్ ను ఫౌండేషన్ సభ్యులు వారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్, ఒర్సు విజయ్ ఎలిజల శ్రీను, పట్నం బాలకృష్ణ, మహేష్, జనగాం సతీష్, శంకర్, బద్దం రాజు, కదారి రాకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లెక్కల్లో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగం
## సాధించిన పేదింటిఆణిముత్యం



**కనగల్, అక్టోబర్ 31 (జనంసాక్షి)** పట్టుదలతో పక్కా ప్రణాళికను రూపొందించుకొని ప్రతిసారి నిర్వహించే పోటీ పరీక్షల్లో ప్రథమ స్థానములో ఉంటూ ఈ సంవత్సరం మార్చి లో గణిత శాస్త్రంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లోలెక్కల మాస్టారు గా విధులు నిర్వహిస్తుంది. మండలంలోని జిఎడవల్లి గ్రామానికి చెందిన పోలే సర్వయ్య-అరుణ దంపతులకు నలుగురు సంతానం రెండవ కూతురైన పోలే వెన్నెల తన చిన్నతనము నుంచే లెక్కలను కంఠస్థం, చక చక చేయడం లోచురుకుదనం చూపేది. ఈమె బాల్యం నుంచి పదవ తరగతి వరకు చండూరు లో, ఇంటర్ నల్లగొండలో, డిగ్రీ ఎన్. జి. కళాశాలలో బీఎస్సీ (mathas), కేరళ రాష్ట్రంలో పీజీ పూర్తి చేసింది. ఆమె కు చదువుపై ఉన్న సంకల్పంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో పిహెచ్డి చేశారు. ... పట్టుదల ఉంటే ఏ పోటీ పరీక్షల్లోనైనా విజయం సాధించవచ్చునని, స్వతహాగా బుక్స్ తయారు చేసుకోవడంతో పాటు మనం వ్రాసిన ప్రతి విషయాన్ని చదవడం వాటిపై అవగాహన పెంచుకోవాలని లక్ష్యం వైపు గురిపెట్టి ముందుకు వెళ్ళితే విజయం మనల వెతుక్కుంటూ వస్తుందని పోలే వెన్నెల తన అనుభావాలను వ్యక్తం చేశారు.

# ఉక్కు మనిషి పేరు మర్చిన కాంగ్రెస్

- సర్దార్ పటేల్ వారసత్వాన్ని వక్రీకరించిన కాంగ్రెస్
- కాంగ్రెస్కు కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యం
- పటేల్ చూపిన దారిలో వికసిత భారత్ : బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు
- ఖమ్మంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు
- పటేల్ స్టేడియం నుండి ట్యాంక్ బండ్ వరకు ర్యాలీ



**ఖమ్మం, అక్టోబర్ 31, (జనంసాక్షి):** దేశాన్ని ఏకం చేసిన పటేల్ను కాంగ్రెస్ చరిత్రలో అణగదొక్కింది , స్వాతంత్ర్యానంతరం ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా, కుటుంబపరమైన రాజకీయాల పట్లే కాంగ్రెస్ దృష్టి పెట్టిందనీ బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియం నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ పటేల్ లేకపోతే హైదరాబాద్ భారత్లో విలీనం కాలేదు. కానీ కాంగ్రెస్ అతని పేరును కూడా చెప్పటానికి సంకోచించింది. బీజేపీ అధికారంలోకి రాకపోయి ఉంటే, పటేల్ విగ్రహం కూడా కట్టబడేది కాదు," అని విమర్శించారు. పటేల్ చరిత్రను తిరిగి వెలుగులోకి తెచ్చిన బీజేపీ, ఆయన విలువలను కాపాడడమే తమ కర్తవ్యం అని వారన్నారు.దేశాన్ని ఏకం చేసిన పటేల్ను చరిత్ర పుస్తకాల చివరి పేజీల్లో నెట్టేసింది కాంగ్రెస్. స్వాతంత్ర్యం తర్వాత ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా, ఒక కుటుంబానికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చింది. పటేల్ దృష్టి, దృఢసంకల్పం లేకపోయి ఉంటే ఈ దేశం నేడు ఒకే జెండా కింద నిలబడేది కాదు" అని వ్యాఖ్యానించారు. దేశ ఐక్యతకు ప్రతీక అయిన పటేల్ విగ్రహాన్ని కట్టింది బీజేపీ ప్రభుత్వం. కానీ కాంగ్రెస్ పాలనలో ఆయన పేరుతో ఒక్క స్మారక చిహ్నం కూడా కట్టలేదు. చరిత్రను వక్రీకరించే పార్టీగా కాంగ్రెస్ మిగిలి పోయింది," అని ఆరోపించారు.కాంగ్రెస్ చరిత్రలో పటేల్ పాత్రను కావాలనే నీరు గార్చింది. కారణం, ఆయన నిర్ణయాత్మక ధోరణి, గాంధీ తర్వాత ఆయనకు ఉన్న ప్రజాదరణ, పార్టీ అంతర్గత రాజకీయాల్లో ఆయనకున్న స్థానం కాంగ్రెస్ కుటుంబానికి అసౌకర్యంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు. పటేల్ చూపిన ఐక్యత మార్గమే నేటి వికసిత భారత్కు మార్గదర్శనం చేస్తోందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. "ఐక్యత అనేది కేవలం నినాదం కాదు %-% అది త్యాగం, సంకల్పం, నిబద్ధత ఫలితం. నేటి ప్రభుత్వం అదే దారిలో నడుస్తూ, ప్రజల కలలను సాకారం చేసేందుకు మౌలిక వసతులు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలతో బలమైన ప్రజాస్వామ్యానికి పునాది వేస్తోంది," అని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్ ,వీరవెల్లి రాజేష్, రవి రాథోడ్ ,నకరికంటి వీరభద్రం, గంటేల విద్యాసాగర్ , మందడపు సుబ్బారావు , దొడ్డా అరుణ, దుద్దుకూరు వెంకటేశ్వర రావు, మందార ప్రభాకర్ రెడ్డి, జ్వాలా నరసింహారావు గౌడ్, ఆర్విఎస్ యాదవ్, రజినీ రెడ్డి, నెల్లూరు బెనర్జీ, మంద సరస్వతి, బోయినపల్లి చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి , రామ్ శెట్టి నాగేశ్వరావు, కొంచెం కృష్ణారావు, రవి గౌడ్, సైదేశ్వర రావు, బోయినపల్లి సురేష్, జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అధికవర్షాలకు దెబ్బతిన్నపంటల
## రక్షణ కోసం చర్యలు చేపట్టండి
### ఏవో ఎం రూప



**కల్లూరు అక్టోబర్ 31 (జనంసాక్షి)** ఇటీవల తుపానుల ప్రభావంతో కురిసిన వర్షాలకు నేలకొరిగిన వరిపైరు, నీటి ముంపుకు గురైన పంటలకు నష్టం జరగకుండా వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి మాదాబత్తుల రూప రైతులను కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పొలం మడుల్లో నీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు చేపట్టాలని, వర్షం నీటిని పంట చేలల్లో కాలువల ద్వారా బయటికి పంపాలన్నారు. ఈదురుగాలులు, వర్షం ప్రభావంతో నేలవారిన వరి కంకులు నీటిలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతుల్ని కోరారు. వర్షం తగ్గాక కింద పడిన వరిని కట్టలుగా కట్టుకోవాలి. దీంతో నీటిలో తడిచిన గింజ రంగు మారకుండా ఉంటుందన్నారు. కోతకు సమయం ఉన్న పంట తెగుళ్ల కట్టడికి ఒక పంపుకు 30 గ్రాముల సాఫ్ లేదా స్ప్రింట్ కలుపుకొని పిచికారీ చేయాలన్నారు. కోతకు సిద్ధంగా ఉంటే లీటరు నీటిలో 5 శాతం ఉప్పు ద్రావణాన్ని కలిపి చల్లాలి. ధాన్యం తడిస్తే బాగా ఆరబెట్టాలని కోరారు. ఇది వరకే చాలామంది రైతు సోదరులు వరి పంటను కోసుకొని ఆరబెట్టుకున్నారు.కానీ ఈ వర్షానికి చాలా ధాన్యం తడిసి మొలక వచ్చే అవకాశం ఉంది, దానితో పాటు వద్దు ముక్కబట్టే అవకాశం కూడా ఉంది అందువల్ల రైతు సోదరులు ఉప్పు ద్రావణాన్ని పంపుకు 150 గ్రాములు కలిపి ఆరబెట్టే క్రమంలో పిచికారి చేయాలన్నారు.

# ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల ఆత్మగౌరవ భవనాలు,ప్రెస్ క్లబ్ లు నిర్మించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో చాలా చోట్ల జర్నలిస్టులు పక్కా భవనాలు లేక నిలువ నీడ లేక అద్దె భవనాల్లో ప్రెస్ క్లబ్ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారని, ఇది ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకోవాలంటే అన్ని యూనియన్లు ఒక్కతాటి మీద నడవాలని అప్పుడే జర్నలిస్టుల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంటే సమస్యలు పరిష్కారం కావని తెలిపారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు కోసం త్వరలోనే అధికారులను, అధికార పార్టీ నాయకులను కలిసి వినతి పత్రం ఇస్తామని తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్, రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్, రాష్ట్ర సలహాదారులు మానుకొండ రాము, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మగాని సైదులు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశగాని వెంకట్ గౌడ్, సూర్యాపేట నియోజకవర్గ సలహాదారులు బచ్చలకూరి వెంకన్న, సూర్యాపేట నియోజకవర్గ నాయకులు యాతాకుల మధుసూదన్, కుంచం రాంబాబు, అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యకర్త కుటుంబానికి అంజి యాదవ్ ఆర్థిక సహాయం

కోదాడ,( జనం సాక్షి): అనంతగిరి మండలం వెంకట్రామపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి అకాల మరణం చెందారు. రామస్వామి పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అంజి యాదవ్ సోదరుడు వెంకటేష్ బాబు చేతుల మీదగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు నగదను అందజేశారు. రామస్వామి మృతి బాధాకరమని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అంజి యాదవ్ అండగా ఉంటారని వెంకటేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, కట్టుకోజు నాగేంద్ర చారి, నాయకులు లింగారెడ్డి, పోతునూరు లింగయ్య, కంటూ వీరబాబు, బిజీగా రాంబాబు, సూదుల కరుణాకర్, కొరివి వీరబాబు ఉన్నారు.

## భ్రూణ హత్యలు, శిశు విక్రయాలు, బాల్యవివాహాలపై అవగాహన

**హాలియా, అక్టోబర్ 31 జనం సాక్షి:** అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ ను ఉద్దేశించి సిడిపిఓ శాంతి మాట్లాడుతూ, భ్రూణ హత్యలు, శిశు విక్రయాలు, బాల్యవివాహాలు, స్కూల్ డ్రాప్ అవుట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విలేజ్ లెవెల్లో బాల్య వివాహాలు, శిశువిక్రయాలు, భ్రూణ హత్యలను జరగకుండా చూసుకోవాలని, అలా ఎవరైనా పాల్పడితే వెంటనే సమాచారం ఇవ్వాలని వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. వారి పేర్లు కూడా గోప్యంగా ఉంచుతారని.. ,ముందుకాన్పులో ఇద్దరమ్మాయిలు ఉండి మూడు కాన్పుకు అమ్మాయి పుడితే తల్లిదండ్రులు వారిని వేరొకరికి విక్రయించకుండా అంగన్వాడీ టీచర్ అవగాహన కల్పించి శిశుగృహాలో జాయిన్ చేయించాలని, స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలు ఎవరైనా ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని వారిని తిరిగి స్కూల్లో జాయిన్ చేయించాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సువర్ణ, సూపర్వైజర్ రమాదేవి డీ సి పి యూ అధికారి మహేష్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు..





### ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అరికట్టడం

## ఏఐటియుసీతోనే సాధ్యం

**- ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు సారెడ్డి రాఘవరెడ్డి**

**మునగాల, అక్టోబర్ 31(జనంసాక్షి):** కార్మికులు కర్షకులు ఐక్యంగా ఉద్యమించి ఎర్ర జెండా సాక్షిగా పోరాడి సాధించుకున్న కార్మిక శ్రమ దోపిడిని అరికట్టేందుకు ఏఐటీయూసీ అండగా నిలిచిందని ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు సారెడ్డి రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో 106 సంవత్సరాల సందర్భంగా ఏఐటీయూసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి చిలంచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ, ఆనాడు భారతదేశంలో ఏఐటీయూసి ఆధ్వర్యంలో 42 కార్మిక చట్టాలను గత పార్లమెంటు ద్వారా సాధించుకుందని ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టిందన్నారు. దానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు ఏఐటియుసీతోనే సాధ్య మౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మామిడి చిన్న రామయ్య, ఉప్పుల ఉపేందర్ రెడ్డి, రామసాని శ్రీనివాస్ రెడ్డి, లింగరాజు, సిరపంగి కోటయ్య, నాగుల మహేష్, కరుణాకర్, తంగిళ్ళ వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి..



**కోదాడ,( జనం సాక్షి):** కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో అక్టోబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను శుక్రవారం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య పాల్గొని విశ్రాంత ఉద్యోగులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనందంగా సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని వృద్ధాప్యంలో సమస్యలకు దూరంగా ఉంటూ సంతోషంగా గడపాలన్నారు. ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలు అందించడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలన్నారు. సంఘ అభివృద్ధిలో సభ్యులందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి పందిరి రఘు, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, ఉపాధ్యక్షులు గులాం ఎస్ దాని,అసోసియేట్ ప్రెసిడెంట్ వరకాల జానయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి హాజీ నాయక్,బాలేమియా, బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**రైతులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ భరోసా**

**క్షేత్రస్థాయిలో నేలకొరిగిన పంట పొలాల పరిశీలన**

**మిర్యాలగూడ, అక్టోబర్ 30,( జనంసాక్షి)** ఊహించని ఉప్పెనలా వచ్చిన మొంథ తుఫాన్ తో నష్టపోయిన రైతన్న ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు దిగులు పడొద్దని భరోసా కల్పించారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). గురువారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నీట మునిగిన, నేలకొరిగిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జరిగిన నష్టం పై రైతులకు మేలు జరిగేలా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించారు. పంట చేతికొచ్చే వేళ ఊహించని రీతిలో తుఫాను ప్రభావంతో నాలుగు రోజులపాటు ఎడతెరిపిలేని గాలి వానల వలన ఆయకట్టులో రైతాంగం తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రకృతి విపత్తు వలన నష్టపోయిన రైతులను, పంట పొలాలను చూస్తే గుండె తరుక్కుపోతుందన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే రైతుకు అండగా అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరిగిందన్నారు. రైతు బిడ్డగా తాను నియోజకవర్గ రైతాంగానికి అండగా ఉంటానని అన్నారు. ఆయన వెంటకాంగ్రెస్ నాయకులు, రైతులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

**నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**



**మునగాల, అక్టోబర్ 31 (జనంసాక్షి):** మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామంలో దొంగరి గోవర్ధన్ కు చెందిన గేదె విద్యుదా ఘాతం తో ప్రమాదవశాత్తు గురువారం సాయంత్రం మరణించింది. దొంగరి గోవర్ధన్ తన గేదెలను మేత కోసం పొలానికి తీసుకెళ్లగా ప్రమాదవశాత్తు కరెంటు తీగ తగిలి మరణించినట్టు ఆయన తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, గాలివానల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడటంతో ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఈ సంఘటనతో గోవర్ధన్ తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నష్టపరిహారం ప్రకటించాలని, విద్యుత్ శాఖ అధికారులు ఈ ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యంపై విచారణ జరిపి, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**హాలియా జనం సాక్షి అక్టోబర్ 31**

భారత మాజీ ఉప ప్రధాని దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. అనంతరం హాలియా సీఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ను పూర్తిగా తీసుకుని నేటి యువత సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. దేశ సమైక్యత సౌభ్రాతృత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ప్రతి పౌరుడు దేశ సమైక్యత కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై సాయి ప్రశాంత్ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల లో ఘనంగా రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం

## దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్




**నేరేడుచర్ల (జనంసాక్షి) :** జాతీయ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఏఆర్ డిఎస్పి నరసింహచారి అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీనీ ఏఆర్ డిఎస్పి నరసింహచారి,తహసిల్దార్ సైదులు,తో కలసి ప్రారంభించి మాట్లాడారు.యువతలో జాతీయ భావాలు,దేశ భక్తినీ పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు బలమైన స్ఫూర్తినిచ్చారన్నారు.ఆయన ఆలోచనలతోనే దేశ సమగ్రత సాధ్యమైందన్నారు. పటేల్ ఇచ్చిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉన్నత లక్ష్యాలను సాధించి పటేల్ ఆశయాలను సాధించాలన్నారు, శ్రీవాణి పాఠశాల, పినాకిల్ పాఠశాల,బిసి గురుకుల బాలికల పాఠశాల, బిసి గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు భారీగా ర్యాలీ లో పాల్గొన్నారు.ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే నినాదాలతో పట్టణం మారు మోగింది. విద్యార్థులు "జై హింద్", "వందే మాతరం" నినాదాలతో పటేల్ స్ఫూర్తిని ప్రతిధ్వనింపజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి,అఖిల పక్ష నాయకులు, నాగండ్ల శ్రీధర్ బాబు,ధనుంజయ నాయుడు,సరికొప్పుల నాగేశ్వరరావు, రాపోలు నవీన్ ,సంకలమద్ది సత్య నారాయణ రెడ్డి, కొణతం నాగిరెడ్డి, పార్థన బోయిన విజయ్ కుమార్,చిలక రాజు శ్రీను, జింకల భాస్కర్, వెంకట్,నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సామినేని రామారావు మరణం రైతాంగ ఉద్యమాలకు తీరని నష్టం

✧ హత్య రాజకీయాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

✧తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు



**మునగాల, అక్టోబర్ 31(జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు సామినేని రామారావు హత్య రైతాంగ ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకట్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సైదా శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ఉదయం వాకింగ్ చేస్తున్న రామారావును హత్య చేశారని అన్నారు. నిరంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాడే సామినేని రామారావును దుండగులు అత్యంత పాశవికంగా హత్య చేయడాన్ని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ఖండించాలన్నారు. హత్యలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు. సామినేని రామారావును హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపి హత్య చేసిన వారికి కఠిన శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనట్టయితే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని చేస్తామని హెచ్చరించారు.

### సిపిఎం నేత పాదూరు శశిధర్ రెడ్డి కి మాతృ వియోగం

**అనారోగ్యంతో సుగుణమ్మ మృతి, మృత దేహానికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు జూలకంటి, ముదిరెడ్డి**

**వేములపల్లి అక్టోబర్ 31 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వేములపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ పాదూరు శశిధర్ రెడ్డి మాతృమూర్తి పాదూరు సుగుణమ్మగతకొంతకాలం గా అనారోగ్యంతో బాధపడుతూ శు క్రవారం మృతి చెందడంజరిగింది. స్థానికసిపిఎంనాయకులద్వారా సుగుణమ్మ మరణ వార్త తెలుసుకున్న సిపిఎం. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి., సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, తదితరులు సుగుణమ్మ మృతదేహాన్ని సందర్శించి మృతదేహానికిపూలమాలలువేసినివాళులర్పించారు. అనంతరం పాదూరు శశిధర్ రెడ్డి –గోవర్ధన దంపతులతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొనారు.





### అవినీతిని అరికడితేనే అభివృద్ధి సాధ్యం

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి):** అవినీతిని అరికడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకై ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో కృషి చేయాలని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీక్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవినీతి నిర్మూలనకై మీరు అందించే సూచనలు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బ్యాంకులు అందిస్తున్న వివిధ రకాల సేవల గురించి వివరించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గుంటోజు ఆంజనేయు లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుండిగళ్ళ అశోక్, బ్యాంకు సిబ్బంది సతీష్ కుమార్, కళాశాల ఏఓ యర్రమాద గోవర్ధన్ రెడ్డి, అధ్యాపకులు చిన్నా నాయక్, శేఖర్, కృష్ణ, బుచ్చయ్య, నరేంద్రచారి తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

### పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ

**జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ఏఎస్పి 2కే రన్**



**దేవరకొండ, అక్టోబర్ 31(జనంసాక్షి)** భారత స్వాతంత్ర్య సమరయోధుడు,ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం దేవరకొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఏఎస్పీ పీ మౌనిక ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల బస్టాండ్ వరకు కలిబస్టాండ్ వరకు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ఐక్యత స్ఫూర్తితో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ పి వెంకట్ రెడ్డి, ఎస్సై నారాయణరెడ్డి, పోలీసు శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిరంతర పోరాటం




ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం

**భువనగిరి, అక్టోబర్ 31(జనంసాక్షి)** 1920 అక్టోబర్ 31న ముంబాయిలో ఆవిర్భావించిన భారతదేశ మొట్టమొదటి కార్మిక సంఘ%శీ% ఏఐటీయూసీ అని, నాటి నుండి నేటి వరకు నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ దేశంలో అనేక చట్టాలు సాధించిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రోజున ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ%శీ% సందర్భంగా భువనగిరి జిల్లా కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాను జిల్లా అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం భువనగిరి ప్రభుత్వ జిల్లా హాస్పిటల్, సివిల్ సప్లై హమాలి యూనియన్, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్, కొత్త బస్టాండ్ వద్ద భువనగిరి టూ ఉప్పల్ మరియు మోత్కూర్ రూట్ టాటా ఏసీ యూనియన్, ఘట్కేసర్, యాదగిరిగుట్ట మరియు భువనగిరి లోకల్ ఆటో యూనియన్ ల అడ్డ వద్ద ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వైఫల్యం చెందాయని వారు ఆరోపించారు. బ్రిటిష్ కాలం నాడే అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా, నాలుగు కోడ్స్ గా కుదించిన కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహా లక్ష్మి పథకం ద్వారా ఉపాధి కోలిపోయిన ఆటో డ్రైవర్ల లను ఆదుకోవాలని, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రూ. 10 వేలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని, అసంఘటితరంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం ప్రతి కార్మికునికి 26 వేల రూపాయలు ఇవ్వాలని, అందరికీ ఈఎస్ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు తమ హక్కులకై మరియు కనీస వేతనాలు సాధించు కోవడం కోసం అన్ని రంగాల కార్మికులు, ఐకమత్యం తో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పుట్ట రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, వల్దస్ నరసింహ, ముంతాజ్ బేగం, గుర్రాల శ్రీను, కొత్త కృష్ణ, మరిపల్లి సాయి, బాగుల వసంత, బోయిని బిక్షపతి, భూపాల్ రెడ్డి, గణేష్, పాండు, మైసయ్య, జహంగీర్, విజయలక్ష్మి, నిర్మల, స్వామి, సంధ్య, లక్ష్మి, జగన్, సత్యనారాయణ, అండాలు, బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన టి డబ్ల్యూ జేఎఫ్ సభ్యులు

- సహాయ సహకారాలు ఉంటాయ్ అంటున్న విజయసింహారెడ్డి
- మండల కేంద్రంలోని రిపోర్టర్లు కలవడం సంతోషకరం
- ఎస్సైని సాలువాతో సత్కరించిన మండల పాత్రికేయులు



**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 31 (జనంసాక్షి)** అన్నపురెడ్డిపల్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్న రక్షక బట నిలయంలో ఇటీవల బదిలీలపై సబ్ ఇన్స్పెక్టర్ సిచ్ చంద్రశేఖర్ వెళ్లిపోగా, నూతనంగా అన్నపురెడ్డిపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్గా విజయసింహారెడ్డి ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా మండలంలోని పాత్రికేయులు మమేకమై అన్నపురెడ్డిపల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ ను సాలువతో సత్కరించి స్వీట్లు తినిపించారు, ఈ సందర్భంగా నూతన సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి పాత్రికేయులకు పలు సలహాలు సూచనలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహనతో కూడిన సూచనలు ఇచ్చారు, పాత్రికేయులు సైతం చట్ట నిబంధనలకు లోబడి ఉంటామని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే పత్రికల రూపంలో అధికారులకు అధికార యంత్రంగాలకు చేరవేసే దిశలో ముందంజ పాత్ర వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఫ్ మండల అధ్యక్షుడు కొంజా వెంకటేష్, ఉపాధ్యక్షుడు వీర రాఘవులు, గుడిమెట్ల రమేష్, దారా ప్రవీణ్, ఆకుల శివ, నున్న బుజ్జికృష్ణ, కురం సురేష్, వేముల రాకేష్, అర్జున్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, తీగల గిరిధర్ రెడ్డి



**తుంగతుర్తి, అక్టోబర్ 31(జనం సాక్షి)** సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ పొందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బిల్వ సాయి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ దయానంద్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు వెంటవెంటనే చేరవేయాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకెపి కేంద్రాల్లో దాన్యం విక్రయించి ప్రభుత్వం ఇస్తున్న ఏ గ్రేడ్ కు రూ.2389, బి గ్రేడ్ కు2369 మద్దతు ధరతో పాటు సన్న రకానికి రూ.500 రూపాయల బోనస్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సగ్గం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి, పశువుల అశోక్ యాదవ్, భాష బోయిన వెంకన్న, మూరగుండ్ల ముత్తయ్య,రచ్చ నవీన్, ఐకెపి నిర్వాహకుడు సన్నాయిల శశిధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అడుగు తడబడకుండా.. చిన్న పాదాలకు పెద్ద అండ!!

## పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్ల పంపిణీ



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 31 (జనంసాక్షి):** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల చదువు ప్రయాణానికి అండగా నిలుస్తున్నారు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదులాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బూట్ల పంపిణీ చేపట్టారు. పల్లె బాలల అడుగు తడబడకుండా%జ% ముళ్ళు, రాళ్లు గుచ్చుకోకుండా%జ% చదువు దారిలో ముందుకు సాగాలనే సదుద్దేశ్యంతో ఈ సాయం మంత్రి పొంగులేటి తన సొంత పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్, సురేష్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, ఏటుకూరి సుధాకర్, అంబటి సుబ్బారావు, కందుకూరి వెంకట నారాయణ, మెండె వెంకటేష్ యాదవ్, గౌస్, వెంకట రమణ, శ్రీదేవి, దివ్య, బోయిన సంగయ్య, వెంపటి సురేష్, శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, శేషు రెడ్డి, సురేష్ రెడ్డి, విజయలక్ష్మి, రాజు, వెంకటేష్, బోయిన సాయి, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

**నేరేడుచర్ల (జనంసాక్షి):** దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ భారత దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు కొణతం చిన వెంకట్ రెడ్డి, నూకల సందీప్ రెడ్డి,అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి, కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి,ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఇందిరా గాంధీ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు.ఆమె స్ఫూర్తి తో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీను, సహకార సంఘం డైరెక్టర్ శంకరాచారి,మాజీ సర్పంచ్ లు చింతమల్ల సైదులు,ఆకారపు వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు నక్క రమాదేవి, కత్తి శ్రీనివాస్ రెడ్డి,కొణతం కృష్ణారెడ్డి, గంగా రంగారెడ్డి, పేర్వాల రంగారెడ్డి, వెంకట సైదులు, గంట సైదులు, కర్ణం వినోద్ , వీరబాబు,ఉదయ్, రాము మాజీ ఎంపీటీసీ శ్రీరాములు, రామకృష్ణ, పల్లె భాస్కర్, పోతురాజు నారాయణరెడ్డి, అశోక్, సతీష్ ,రాంబాబు మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల్లో ఇరుక్కుపోతున్న వాహనాలు

- ఇక్కట్లు పడుతున్న వాహనదారులు
- చోద్యం చూస్తున్న అధికారులు
- మౌనం పాటిస్తున్న అధికార ప్రజా ప్రతినిధులు
- ఇది మా కర్మ అంటున్న మండల వాసులు
- జిసిసి పెట్రోల్ బంకు వద్ద పెద్ద పెద్ద గుంటలు



**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 31 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో భారీ గొంతులు పడ్డాయి, అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కు వెళ్లే రహదారిలో మండల కేంద్రంలోని జిసిసి పెట్రోల్ బంకు వద్ద పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి, అధికారులు కనీస పరిశీలన లేకపోవడం మండల వాసులు తమ కర్మ ఫలితంగా దురదృష్టకరంగా భావిస్తున్నారు.అధికార యంత్రాంగం కనీసం మరమ్మత్తులు కూడా చేయకపోవడం పై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పజా ప్రతినిధులు సైతం నోరు మెదపకపోవడంపై ఇదేమి ఖర్మ రా బాబు అంటూ ఆ దిశగా ప్రయాణిస్తున్న ప్రజలు నెత్తి నోరు కొట్టుకుంటున్నారు. వాహనదారులు మాత్రం ఈ రహదారి గుండా ప్రయాణిస్తూ అనేక ఇక్కట్లు పడుతున్న సందర్భాలు మండలంలో అనేకంగానే ఉన్నాయి. వాహనాలు భారీ వాహనాలు సైతం గుంతల్లో ఇరుక్కుపోయి మరమ్మతులకు గురై యజమానులకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతున్న సందర్భాలు కూడా ఘననీయంగానే ఉన్నాయి,ప్రస్తుత చర్చనీయాంశంగా మారింది ఏంటంటే పరిసర ప్రాంతాల్లోనే ప్రభుత్వ జిసిసి పెట్రోల్ బంకు ఉండటం, సంబంధిత అధికారులు కానీ స్థానిక అధికార ప్రజాప్రతినిధులు కానీ నోరు మెదపకపోవడం కనీసం సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన లేకపోవడం మండల ప్రజలకు దురదృష్టకరంగా మారింది, ఈ రహదారిలో ప్రతిరోజు అనేక వాహనాలు ప్రయాణిస్తున్నప్పటికీ ప్రతిరోజు వాహనదారులు ఇక్కట్లు పడటం మరమ్మత్తులకు గురవటం యజమానులకు నష్టం కలగటం ఆనవాయితీగా మారుతుంది, ప్రస్తుతం ఈ రహదారి గుండా ప్రయాణించాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు, ఇకనైనా అధికార యంత్రాంగం దృష్టి సారించి ప్రజా ప్రతినిధులు సమస్యలను పరిష్కరించి ప్రస్తుతానికి తాత్కాలిక మరమ్మత్తులైన చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు,



# తుపాన్ ప్రభావం వల్ల వరి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



**నేరేడుచర్ల (జనంసాక్షి ):** మండలంలో దిర్శించర్ల గ్రామంలో తుఫాను కారణంగా నష్టపోయిన వరి పొలాలను పరిశీలించి, ప్రాథమిక పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి పంపించమని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ,మండల వ్యవసాయ అధికారి షేక్ జావేద్, అన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు తగు సూచనలు సలహాలు సూచించారు. అధికవర్షాల వలన వరి పంటకు జరిగే నష్ట తీవ్రతను తగ్గించేందుకు పాలు పోసుకునే దశలో వర్షాల వలన చేను పడిపోతే,మొదటగా పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలని,వీలును బట్టి పడిపోయిన చేలు పైకి లేపి కట్టుకోవాలి,అదేవిధంగా నిలబడి ఉన్నా, పడిపోయిన చేలలో గింజలు రంగు మారడం మాగుడు తెగులు మరియు మానిపండు తెగులు వ్యాప్తి నివారించడానికి ఎకరానికి 200 మిల్లీలీటర్ల ప్రోపికొనజోల్ మందును పిచికారి చేయాలని, గింజ గట్టి పడే దశలో ఉన్న పంట అధిక వర్షాలకు గురి అయినట్లయితే వీలైనంత త్వరగా అంతర్గత కాలువల ద్వారా నీటిని తొలగించాలి మరియు చేలు పైకి లేపి కట్టుకోవాలి నీళ్లు బయటకు తీసిన తర్వాత ఐదు శాతం ఉప్పు ద్రావణం లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి, ఈ విధంగా చేసినట్లయితే గింజ మొలకెత్తకుండా, రంగు మారకుండా తగ్గిస్తున్నది సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి అన్వేష్ ,అభ్యుదయ రైతులు, రైతు మిత్రులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి..



**చింతపల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి):** హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన ప్రకారం రాజ్యా నాయక్ తండ సమీపంలో, రహదారి వెంట గుర్తు తెలియని వ్యక్తి నడుచుకుంటూ వెళుతుండగా అదే సమయంలో గుర్తు తెలియని వాహనం ఆ వ్యక్తిని బలంగా ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతి చెందిన వ్యక్తికి సుమారు 40 నుండి 45 సంవత్సరాలు వయసు కలిగి, చామంచాయి రంగు, తెల్లటి గుబురు గడ్డం,నల్లటి జుట్టు కలిగి ఉన్నాడు. తెలుపు రంగు షర్ట్ ధరించి లోపల బ్లూ రంగు టీ షర్టు, బ్లూ రంగు ఫార్మల్ పాయింట్ ధరించాడు. 5 అడుగులు ఉన్నాడు. ఎవరికైనా ఈ వ్యక్తి యొక్క సమాచారం తెలిసినట్లయితే చింతపల్లి పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## చాక్లెట్ ఇప్పిస్తామంటూ..

# నాలుగేళ్ల చిన్నారిపై అఘాయిత్యం

### నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు

**చౌటుప్పల్ అక్టోబర్ 31(జనంసాక్షి)**

మద్యం మత్తులో ఇద్దరు నిందితులు అభం శుభం తెలియని నాలుగేళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం గ్రామంలో ఉత్తరప్రదేశ్ కు చెందిన ఒక కుటుంబం జీవనోపాధి కోసం స్థానిక పరిశ్రమలో పనిచేస్తూ నివసిస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం తల్లి ఇంటి ముందు బట్టలు ఉతుకుతుండగా, ఆమె కుమార్తె(4) ఇతర పిల్లలతో ఆడుకుంటోంది. ఈ సమయంలో అదే ప్రాంతంలో నివసిస్తున్న మధ్యప్రదేశ్ కు చెందిన దినేష్, శివరాజ్ అనే ఇద్దరు వ్యక్తులు చాక్లెట్ ఇస్తామని చెప్పి బాలికను ఇంట్లోకి తీసుకెళ్లి తలుపులు మూసి అఘాయిత్యానికి పాల్పడ్డారు. బాలిక కేకలు వేయడంతో పొరుగువారు అప్రమత్తమై గది తలుపులు బలవంతంగా తెరిచి బాలికను రక్షించారు. నిందితులను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసులు బాలికను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య పరీక్షల కోసం హైదరాబాదులోని ఆస్పత్రికి తరలించారు. నిందితులిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

# దొంగతనం మోపడంతో మనస్థాపం చెంది వివాహిత మహిళ ఆత్మహత్య

### పోలీసుల వేధింపులే కారణం : మృతురాలి భర్త ఆరోపణ





**తుంగతుర్తి అక్టోబర్ 31 (జనం సాక్షి) :** ఓ వివాహిత మహిళపై దొంగతనం మోపడంతో పాటు పోలీసుల వేధింపుల కు గురికావడంతో ఓ వివాహిత మహిళ మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని వెంపటి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతురాలి భర్త రమణ బోయిన సోమయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తన సోదరుడైన రమణ బోయిన మల్లయ్య ఇంట్లో తన భార్య సోమ నరసమ్మ (50) బంగారం దొంగతనం చేసిందని గత 15 రోజుల క్రితం తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో తన సోదరుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో వెంపటి గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషులు తన సోదరునితో కలిసి పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఆమెను స్టేషన్కు పిలిపించి విచారణ చేయవలసిందిగా ఫిర్యాదు చేశారు దీంతో పోలీసులు ఆమెను స్టేషన్ కి పిలిపించి తప్పు చేసినట్లుగా ఒప్పుకోవాల్సిందిగా ఒత్తిడి చేసినట్లు తెలిపారు. అంతేగాక తన భార్యను ఉదయం నుండి సాయంత్రం 8 గంటల వరకు స్టేషన్లోనే ఉంచి బెదిరించినట్లు తెలిపారు. తుంగతుర్తి ఎస్సై క్రాంతికుమార్ కనీసం మహిళ అని కూడా చూడకుండా, వేధింపులకు గురిచేసి, నిన్ను జైలుకు పంపుతాం, నీవే దొంగతనం చేసినట్లు ఒప్పుకోవాలని నీ ఫింగర్ ప్రింట్స్ ఉన్నాయని కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురి చేశారన్నారు. దీనితో ఆవేదనకు గురైన సోమ నర్సమ్మ రాత్రికి రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. తన భార్య మృతికి స్థానిక ఎస్సై వేధింపులతో పాటు గ్రామానికి చెందిన పలువురు పెద్దమనుషులు కారణమని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తన న్యాయం చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.



## చింతలపాలెం మండల కేంద్రంలో

# ఘనంగా నేషనల్ యూనిటీ డే ర్యాలీ

**చింతలపాలెం(జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండల కేంద్రంలో శుక్రవారం నాడు జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చింతల పాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన భారత ఐరన్ మాన్ శ్రీ సర్దార్ వల్లభభాయి పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ %-%సర్దార్ ఏ150"లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మండల తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర రావు,ఎంపీఓ భూపాల్ రెడ్డి,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,అధికారులు,ఉపాధ్యాయులు, యువకులు,విద్యార్థులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఘనంగా ఏఐటీయూసీ 106 వ వ్యవస్థాపక దినోత్సవం

**నేరేడుచర్ల (జనంసాక్షి):**

మండల కేంద్రంలో ఘనంగా ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... ఏఐటియూసి 1920 వ సంవత్సరంలో ఏర్పడి పోరాటాలు ఉద్యమాల చరిత్రతో 106వ అవతరణ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కార్మిక వర్గానికి ఆయన విప్లవ శుభాకాంక్షలు తెలియజేశారు. బ్రిటిష్ కాలం మొదలుకొని నేటి వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 44 కార్మిక చట్టాలు సాధించుకుంటే వాటిని నాలుగు కోడ్ లుగా విభజించిన కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని తక్షణమే పాత పద్ధతిలో 44 కార్మిక చట్టాలను తిరిగి అమలు చేయాలని, కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను తక్షణమే పర్మినెంట్ చేసి అందరికీ కనీస వేతనం కింద నేలకు 26 వేల రూపాయల జీతాన్ని చెల్లించాలని, స్కీం వర్కర్లని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతాంగ విధానాలను విడనాడాలని లేకపోతే కార్మిక వర్గం ఐక్యమై ప్రభుత్వాల విధానాలపై ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు ముత్యాల భాస్కర్ ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు అకేష్, ప్రధాన కార్యదర్శి ఎస్కె రఫీ, ఉపాధ్యక్షుడు బి కనకయ్య, సహాయ కార్యదర్శి శంకర్, కోశాధికారి భూదేశ్వరరావు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ,మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బండి శ్రీనివాస్, ఎం వెంకన్న, షేక్ ,జానీ ,షేక్ నాగుల్ ,రోషన్, అల్తాఫ్ పాల్గొన్నారు.

## కలెక్టర్ చొరవ తో రోడ్డు మరమ్మత్తు పనులు




**ఆత్మకూర్ ఎస్ (జనంసాక్షి):** మండల పరిధిలోని నెమ్మికల్ శ్రీ దండు మైసమ్మ ఆలయ సమీపంలో వర్షాల కారణంగా వరద తాకిడికి గంతలు పడి రాకపోకల కు అంతరాయం ఏర్పడిన రోడ్డు తాత్కాలిక మరమ్మతు పనులు కలెక్టర్ చొరవతో శుక్రవారం పూర్తి అయ్యాయి. గత 3రోజుల క్రితం వచ్చిన తుఫాను కు గుంతలతో పాటు రోడ్డు కోత కు గురి కావడం తో గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సంఘటన స్థలానికి చేరుకొని మరమ్మతులు చేపట్టి రవాణా పునరుద్ధరణ చేయాలని ఆదేశించారు. శుక్రవారం అర్ అండ్ బి అధికారులు కోత కు గురై గుంతల రోడ్డు పనులు తాత్కాలికంగా చేపట్టారు. పనుల సమయం లో కొద్ది సేపు ట్రాఫిక్ జామ్ అయింది. అదే విధంగా సూర్యాపేట దంతాలపల్లి రోడ్డు పై కుడకుడ నుండి నూతనకల్ వరకు రోడ్డుపై ఏర్పడిన గుంతల ను పూడ్చివేశారు. నిత్యం వేలాది వాహనాలు ప్రజలు ప్రయాణించే ఈ రోడ్డు విస్తరణ చేసి పూర్తి స్థాయిలో బిటి వేసి శాశ్వత పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలి

## మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి

హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 31 (జనంసాక్షి): మొంథా తుఫాన్ ప్రభావం హుజూర్ నగర్ నియోజకవర్గం పై తీవ్ర ప్రభావం చూపించిందని భారీ వర్షాలకు చేతికందే దశలో ఉన్న పంటలు నీటిపాలై దిక్కుతోచని స్థితిలో రైతన్నలు కన్నీరుమున్నీరవుతున్నారని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని అమరవరం శ్రీనివాసపురం గ్రామాల్లో మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, పత్తిపాటి రమ్య నాగరాజు, స్థానిక రైతులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వలన పంటలు నీటిలో మునిగి అన్నదాతలకు తీవ్రంగా నష్టం వాటిలిందన్నారు. వేల ఎకరాలలో కోత దశలో ఉన్న వరి పొలాలు నేలకొరిగి పంట దిగుబడి తగ్గడంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపేలా ఉన్నాయన్నారు. పత్తి తీసే తరుణంలోనే తుఫాన్ రావడంతో రైతులకు కోలుకోలేని విధంగా నష్టం వాటిలిందన్నారు. రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య పూరిత వైఖరి వల్ల నిన్న మొన్నటి వరకు యూరియా బస్తాల కోసం ఒకపక్క బ్లాకు



మార్కెట్లో మరోపక్క చిన్నపిల్లల నుండి ముసలివారి వరకు సహకార సంఘాలు, గ్రోమోర్ సెంటర్ల వద్ద రాత్రి పగలు తేడా లేకుండా రోజులు తరబడి క్యూ లైన్ లో నిలబడి పంటలు బతికించుకుంటే భారీ వర్షాలు కురిసి రైతు నడ్డి విరిచాయన్నారు. నష్టపోయిన రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతులను ఓదార్చే తీరిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మంత్రులకు ముఖ్యమంత్రి కి లేకుండా పోయిందన్నారు. పంటల బీమా లేకపోతే తుఫాన్ తో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 30,000 వేలు నష్టపరిహార సహాయం అందించి ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు,సామల మట్టా రెడ్డి ఉస్తేల లింగారెడ్డి, ఉస్తేల గురువారెడ్డి, కట్టా సతీష్ కుమార్, గుండెబోయిన శ్రీనివాస్, ఉస్తేల సీతారాంరెడ్డి, మిర్యాల శ్రీనివాస్, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సింగతల సురేందర్ రెడ్డి, కొప్పుల రాంరెడ్డి, సింగతల సురేందర్ రెడ్డి, పుస్సెల అంకిరెడ్డి, అమరబోయిన మట్టయ్య యాదవ్, గుజ్జుల కోటిరెడ్డి, ఉస్తేల సంతోష్ రెడ్డి, బలుపునూరి సాంబిరెడ్డి, కందుల అంజిరెడ్డి, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, సోమయ్య యాదవ్, దూబ అశోక్, షేక్ సలీం, మర్రెడ్డి వెంకటరెడ్డి, కొప్పుల చిన్న రాంరెడ్డి, అన్నెం సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "ఏక్ తా దివస్" "సమతా మూర్తి"కి ఘనంగా నివాళులు

## భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్



హుజూర్ నగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి): భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర నాయకులు చింతలపూడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా పట్టణ బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తర్వాత భారతదేశానికి వారు చేసినటువంటి సేవలు, గొప్ప పనుల గురించి వివరించారు. తెలంగాణ ప్రాంత వాసులు ఇలా ప్రశాంతంగా జీవిస్తున్నారు అంటే దానికి ముఖ్య కారణం పటేల్ అని ఆ రోజుల్లో మన దేశానికి స్వాతంత్రం వచ్చాక మన దేశం సుమారుగా 565 సంస్థానాలుగా విడిపోయి ఉంటే వీటన్నిటిని ఏకం చేసి భారత దేశంలో విలీనం చేసి భారతదేశాన్ని అఖండంగా నిలబెట్టడంలో చాలా కృషి చేశారని, వీరి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం వీరి జయంతిని లి"ఏక్ తా దివస్"లి గా ప్రకటించడంతో పాటు, లిసమతామూర్తిలి పేరిట ప్రపంచంలో కెల్లా అత్యంత ఎత్తైన విగ్రహం నిర్మించడం కూడా చాలా గొప్ప విషయం అని, ఈ సంవత్సరం 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా వీరి జయంతి కార్యక్రమాలు అధికారికంగా చేయడము చాలా గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, జిల్లా నాయకులు జనిగల శ్రీనివాస్ గౌడ్, కంటు నాగరాజు, పులి నరసింహారావు, బలవంత్ సింగ్, రాజు, రాధాకృష్ణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాసరచనపోటీలలోమాడ్గుల పల్లి ఎస్ఐ కృష్ణయ్య ప్రతిభ

## ఎస్ పి శరత్ చంద్ర పవర్ చేతిలో మీదుగా ప్రశంసపత్రం



మాడ్గులపల్లి: అక్టోబర్ 31(జనంసాక్షి): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్ పి శరత్ చంద్ర పవర్ నేతృత్వంలో పోలీస్ అధికారులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మాడ్గులపల్లి సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణయ్య పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు ఎస్ పి శరత్ చంద్ర పవర్ చేతుల మీదగా ప్రశంస పత్రాలను అందజేశారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొంది జిల్లా ఎస్ పి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌లో బిఆర్ఎస్ విజయం ఖాయం

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా జనం సాక్షి. అక్టోబర్ 31 జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో టి బి ఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు శుక్రవారంనాడు బోరబండలో 340.341 డివిజన్లో కేటీఆర్ ఆదేశాల మేరకు గడప గడపకు పర్యటించి కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని మాంగటి సున్నితను గెలిపించాలని కోరారు.



# పాలకులకు రైతుల గోడు పట్టదా..!

- ◆నష్టాలతో కన్నీళ్లు పెడుతుంటే రాజకీయం ముఖ్యమా
- ◆పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి
- ◆రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా...వినతి పత్రం అందజేత






మిర్యాలగూడ, అక్టోబర్ 31 (జనంసాక్షి) అకాల వర్షాలతో రైతులు నట్టేట మునిగి ఆందోళన చెందుతుంటే రైతుల గోడు పాలకులు పట్టించుకోవడంలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. నేలకొరిగిన గింజలు రాలిపోయిన వరి పైరుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా తుఫాను కారణంగా లక్షలాది ఎకరాలు పంట నష్టం వాటిలిందని నల్గొండ జిల్లాలో సుమారు లక్ష ఎకరాలకు పైగా పంటలు నీటిపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన పంట అకాల వర్షాలతో నాశనమైందని అన్న దాతలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. రైతుల కోసం అంత ఇంత కాదని ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకుండా జూబ్లీహిల్స్ ఎన్నికలపై దృష్టి పెట్టడం సరైనది కాదన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అందరూ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం చేస్తున్నారని రైతులు పంటలు నష్టపోయి ఇబ్బందులు పడుతున్న కనీస%శీ% ఓదార్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయం కోసం పాకులాడుతున్నారని ధ్వజ మెత్తారు . రైతుల కోసం గోడు పాలకులకు పట్టదా అని ప్రశ్నించారు. రైతులు విత్తనాలు నాటి నుంచి మొదలుకొని ఎరువుల కోసం సాగునీటి కోసం చివరికి పండించిన పంట అమ్ముకునేందుకు నానా కష్టాలు పడుతున్నాడని ప్రతి సీజన్లో అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల రీత్య పంటలు నష్టపోతే పంటల బీమా పథకం కింద రైతులకు ఆదుకోవాల్సి ఉంటుందని కానీ ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని అమలు చేయడం లేదని ఆరోపిచారు దాని ఫలితంగా ప్రకృతి వల్ల పంటలు దెబ్బతింటే రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టపోయిన వివరాలను సేకరించి రైతులకు ఎకరానికి 30 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని అమలు చేసి ఆపదలో రైతులను ఆదుకోవాలని అన్నారు. ఐకేపీ కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వాలు రైతులకు అండగా నిలవాలని ఆ విధంగా ప్రకటన చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డి ఏ ఓ శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా నాయకులు వినోద్ నాయక్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, నాయకులు పాల్వాయి రాంరెడ్డి, గోవింద్ రెడ్డి, గాయం వీరా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, దయానంద్, అరుణ, కోటి రెడ్డి, చౌగాని వెంకన్న, కృష్ణయ్య, రామకృష్ణ, సూర్యం,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కుమనిషి భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

## జిల్లా కన్వీనర్ బంధారపు లింగ స్వామి





**భువనగిరి, అక్టోబర్ 31(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ బంధారపు లింగస్వామి అధ్యక్షతన మన ఉక్కుమనిషి భారతరత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ మరియు భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ పాల్గొని భువనగిరి పట్టణంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి తదనంతరం భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో ఐక్యత మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ పటేల్ సుస్థిర జాతి నిర్మాణానికి బాటలు వేసిన ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యత దినోత్సవం గా దేశం మొత్తం జరుపుకుంటుందని ఆపరేషన్ పోలో తో తెలంగాణ నిజాం రాజు మెడలు వంచి తెలంగాణ రాష్ట్రానికి స్వేచ్ఛ వాయులు అందించినటువంటి తొలి జాతీయ హోం శాఖ మంత్రివర్యులు పటేల్ అని కొనియాడారు. అదే విధంగా 562 స్వయం ప్రతిపత్తి కలిగినటువంటి సంస్థానాలను ఇండియన్ యూనియన్ తో లో కలిపిన గొప్ప నాయకుడు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ నాయకుడు. ఆయన ఒక భారతీయ న్యాయవాది అని వందలాది సంస్థానాలను రక్తపాతం లేకుండా ఇండియన్ యూనియన్ లో విలీనం చేయడంలో ఆయన చేసిన కృషికి గాను ఆయనను దేశ ప్రజలు ఉక్కుమనిషిగా కీర్తిస్తున్నారు వల్లభాయ్ పటేల్ భారతదేశపు మొదటి ఉప ప్రధానమంత్రిగా మొదటి హోం మంత్రిగా సేవలు అందించారు. ఆయన భారత గణతంత్ర స్థాపక సభ్యుడుగా కూడా సేవలు అందించారు నేటి యువతరానికి పటేల్ ఆలోచనలను పరిచయం చేయాలని ఆయన దేశభక్తి మరియు క్రమశిక్షణ సేవాభావం మనందరిలో పెంపొందించుకోవాలని దేశం పట్ల గౌరవాన్ని మరియు పటేల్ స్ఫూర్తితో దేశ నిర్మాణంలో భాగస్వాములుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, కాదరా అచ్చయ్య, మాయ దశరథ, గూడూరునరోత్తం రెడ్డి, పాదరాజు ఉమా శంకరరావు, పట్నం శ్రీనివాస్ వేముల నరేష్, మంగు నరసింహారావు, ఆకుతోట రామకృష్ణ, లక్ష్మీనారాయణ, కోటేష్, మహమ్మద్, సదానందం గౌడ్, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, వినోద్ జాదవ్, లక్ష్మీనారాయణ సత్యనారాయణ, గంగేష్, కుమారస్వామి, సతీష్, శేఖర్ రెడ్డి, శ్రీను, పాండు, క్రాంతి, రమేష్, సిద్ధులు, శేఖర్, మల్లికార్జున్, బాల శంకర్, రాజు, ప్రవీణ్, వంశీ, ఉషా కిరణ్ మరియు కార్యక్రమం కో కన్వీనర్లు బురుగు శేఖర్ రెడ్డి మరియు పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్

## కోదాడలో ఘనంగా రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం



**కోదాడ,( జనం సాక్షి):**
జాతీయ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సూర్యా పేట అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ పోలీసుల ఆధ్వర్యం లో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నీ ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత లో జాతీయ భావాలు, దేశ భక్తి పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు బలమైన స్ఫూర్తినిచ్చారన్నారు. ఆయన ఆలోచనలతోనే దేశ సమగ్రత సాధ్యమైందన్నారు. పటేల్ ఇచ్చిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉన్నత లక్ష్యాలను సాధించి పటేల్ ఆశయాలను సాధించాలన్నారు. యువకులు, విద్యార్థులు భారీగా ర్యాలీ లో పాల్గొన్నారు. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే నినాదాలతో పట్టణం మారు మోగింది. విద్యార్థులు "జై హింద్", "వందే మాతరం" నినాదాలతో పటేల్ స్ఫూర్తిని ప్రతిధ్వనింపజేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, పట్టణ సీఐ శివశంకర్, ఎంఈఓ సలీం షరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎస్సైలు హనుమాన్ నాయక్, పులి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంపై అవగాహన కల్పించేందుకు మెడికల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు

## ఈ నెల 3,4వ తేదీల్లో మెడికల్ ఎగ్జిబిషన్

### సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయలత



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఈ నెల 3, 4వ తేదీలలో సూర్యాపేట మెడికల్ కళాశాలలో నిర్వహించే మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూర్యాపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.జయలత శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి సూర్యాపేటలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు హాజరుకావాలని ఆహ్వానించారు. మెడికల్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో ఎగ్జిబిషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా ప్రాక్టికల్ వర్క్ షాపులు, ప్రాథమిక చికిత్స, సూచరింగ్, శరీర నిర్మాణ నమూనాలపై శిక్షణ, క్లినికల్ ప్రదర్శనలు, వివిధ వైద్య విభాగాలైన సర్జరీ, అనాటమీ, ఫాథాలజీ ద్వారా ప్రత్యక్ష ప్రదర్శన ఉంటాయని తెలిపారు. దీంతోపాటు వైద్య రంగాల నిపుణుల ఉపన్యాసాలు, సీనియర్ వైద్యులు, ప్రొఫెసర్లతో ముఖాముఖి ఉంటుందన్నారు. వివిధ ల్యాబ్ ల సందర్శన, ఆధునాతన ప్రయోగశాలలు, మ్యూజియం పరిశీలన ఉంటుందని చెప్పారు. కెరీర్ గైడెన్స్ పై అవగాహన కొరకు నీట్, యూజీ పరీక్షల కోసం ప్రిపేరయ్యే విధానం, వైద్య విద్య కెరీర్ అవకాశాలపై మార్గదర్శకత్వం ఉంటుందని వివరించారు. వైద్య రంగం గురించి విపులంగా, వివరంగా తెలుసుకునే సదవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్ 6300177677 లో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

## ఐక్యత ర్యాలీలో పాల్గొన్న ఎస్సై పరమేష్




**మేళ్లచెరువు( జనం సాక్షి న్యూస్):**
సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మేళ్లచెరువు పోలీసు ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శాఖవిద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఏటా అక్టోబర్ 31న రాష్ట్రీయ ఏక్తా దివస్ జరుపుకొంటారని చెప్పారు. అనంతరం భారతదేశ ఐక్యత, సమగ్రత, జాతీయ సంఘీభావాన్ని రాష్ట్రీయ ఏక్తా దివస్ సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, స్థానిక పాఠశాలల విద్యార్థులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

## - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ



**హుజూర్ నగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి):**
మొంథా తుఫాన్ కి నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలో నేలకు ఒరిగిన వరి పంటను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పటం మంచిదే కానీ, పెట్టుబడులు ఎక్కువ కావడంతో 10,000 సరిపోవని రాష్ట్ర ప్రభుత్వం 20000, కేంద్ర ప్రభుత్వం 20000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తెలియజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ అధికారులు. ఈ ప్రాంతంలో కేవలం 2% నష్టం జరిగిందని, నష్టపరిహారం రాదని రైతులతో చెప్పారని వారు ఆరోపించారు. వ్యవసాయ అధికారులు అలా అనటం సరైంది కాదని వారన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించిన అనంతరం, స్థానిక ఆర్డిఓ శ్రీనివాసులకు వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి, దేవరం మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు గుండు వెంకటేశ్వర్లు, పట్టణ రైతుసంఘం అధ్యక్షులు జక్కుల రమేష్, మండల అధ్యక్షులు పొనుగుబాటి వాసుదేవరావు, సోమగాని కృష్ణ, చన్న గాని సైదులు దేవరం శ్రీనివాస్ రెడ్డి,, గోసుల శ్రీనివాస్, కటారి వెంకన్న, కాకి అమృతా రెడ్డి, లింగరాజు, జంగాల సైదులు, బొంబో సైదులు, తెల్లబోయిన సింహాద్రి, తెల్లబోయిన వెంకన్న, మైకు శీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ**






**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం, పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ చౌరస్తా నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు వందలాది మంది పౌరులు, యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహా జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యత, దేశ భద్రత, దేశ సమగ్రత,దృఢమైన యువత తెలిపే పాటలు నినాదాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని, దేశంలో ఉన్న సుమారు 560కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన జయంతిని జాతీయ ఐక్యమత్య దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమలో పెద్ద ఎత్తున యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. దేశ సమగ్రతను, దేశ భద్రతను, దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని పేర్కొన్నారు. చెడు అలవాట్లకు ,చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలని కోరారు. ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల వారోత్సవాలు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం ముగింపు, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని వెయ్యి మంది పౌరులతో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుండి సద్దల చెరువు వరకు నిర్వహించడం జరిగిందన్నారు. యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. ఆ మహానుభావుడి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ యువత, పౌరులు సన్మార్గంలో నడవాలని, సత్ప్రవర్తతో ఉండాలని దృఢమైన ఐకమత్యం గల భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి రవి, ఆర్టీఏ అధికారి జయప్రకాష్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి కృష్ణా రెడ్డి,తహసీల్దార్ కృష్ణ, సూర్యాపేట టౌన్ సీఐ వెంకటయ్య, జైల్ సూపరింటెండెంట్ సుధాకర్, ఎక్సైజ్ సర్కిల్ అధికారి మల్లయ్య, ఫైర్ స్టేషన్ ఎస్ఐ జానయ్య, పట్టణ ఎస్ఐలు, సాయిరాం, మహేందర్ నాథ్, శివతేజ,ఆర్ఎస్ఐలు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

**హుజూర్ నగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి):** పట్టణంలో జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందితో కలిసి శుక్రవారం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించమని ఎస్సై మోహన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. భారతీయులను ఐక్యతతో కలిసి దేశ నిర్మాణంలో భాగస్వాములుగా ప్రేరేపించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. రన్ ఫర్ యూనిటీ దేశ ఐక్యతకు, సమైక్యతకు ప్రతికగా ప్రజలకు స్ఫూర్తినిస్తుందన్నారు. పట్టణంలో యువతి, యువకులు, పట్టణవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# యరగాని నాగన్న గౌడ్ ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**టి పి సి సి మాజీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా**



**హుజూర్ నగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి):** ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ ను శుక్రవారం హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్ నాగోల్‌లోని యరగాని నాగన్న నివాసం వద్ద జరిగిన దురదృష్టకర ఘటనలో సదర్ దున్నపోతు పొడవడంతో స్వల్ప గాయాలు అయి హాస్పిటల్‌లో చేర్చగా, శస్త్రచికిత్స (ఆపరేషన్) విజయవంతంగా పూర్తి అయ్యి డిశ్చార్జ్ అయ్యి హుజూర్ నగర్ లోని ఆయన నివాసానికి రాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయను పరామర్శించి, భగవంతుని ఆశీస్సులతో పెను ప్రమాదం తప్పిందని త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా సేవలోకి అడుగు పెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెట సుబ్బరాజు, జక్కుల మల్లయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఎంఎ అబ్దుల్ మజీద్ భాయ్, ఎడవెల్లి వీరబాబు, బొడ్డు గోవిందరావు,పి రామ్మూర్తి, బెల్లంకొండ వెంకట్ నారాయణ, పోతుల జ్ఞానయ్య, మేళ్లచెరువు ముక్కంటి, గంజి శివ, లచ్చిమల్ల నాగేశ్వరరావు, సుదర్శన్ బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, ఐల వెంకన్న, సప్పిడి సావిత్రి, పాశం కోటమ్మ, జహీరా బేగం, హనీఫ్ జక్కుల సుజాత, భార్గవ్ తదితరులు ఉన్నారు.

# రెవిన్యూ అధికారు అంకితభావంతో చిత్త శుద్ధితో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**పెండింగ్ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి**

**నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




**నల్లగొండ, అక్టోబర్ 31 ( జనంసాక్షి)** పెండింగ్ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి అనిరెవెన్యూ అధికారులను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాల పై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న భూ రికార్డులు, భూ భారతి, భూ వివాదల దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిమండలంలో పెండింగ్ ఫిర్యాదులను వారానికి ఒకసారి సమీక్షించాలని ,భూ సంబంధ వ్యవహారాల లో పారదర్శకతకు ప్రాధ్యనత ఇవ్వాలని,ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని చెప్పారు. సాదా బై నామల పై వచ్చిన ఫిర్యాదులను సైతం జాప్యం లేకుండా పరిష్కరించాలని చెప్పారు. అసైన్డ్ భూముల విషయంలో పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని, రెవిన్యూ అధికారు లందరూ అంకితభావంతో, చిత్త శుద్ధితో పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. మొంథా తుఫాను సందర్భంగా భారీ వర్షాలతో చుట్టూ వరద నీరు చేరిన దేవరకొండ మండలం,కొమ్మేపల్లి ఎస్ టి గురుకుల పాఠశాల విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించిన మండల ,డివిజన్ రెవెన్యూ అధికారులను ఆమె అభినందించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్. జె శ్రీనివాస్, స్థానిక సంస్థలు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహశీల్దార్లు పాల్గొన్నారు.



# వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

**ఎకరాకు రూ 40వేలు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి**



**వేములపల్లి అక్టోబర్ 31 (జనంసాక్షి)** అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం వేములపల్లి శెట్టిపాలెం గ్రామ సమీపంలో బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులకు తీరని అపార నష్టం వాటిల్లిందని భారీ ఎత్తున పంట నష్టం జరిగినప్పటికీ ప్రభుత్వం,వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేయకపోవడంశోచనీయమన్నారు. అకాల వర్షాల కారణంగా నష్టం వాటిల్లిన రైతులకు ఎకరాకురూ 40వేలు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు మజ్జిగపు సుధాకర్ రెడ్డి నంద్యాల శ్రీరామ్ రెడ్డి చిర్ర మల్లయ్య యాదవ్ క ట్టా మల్లేష్ గౌడ్ పుట్టల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రధాన రహదారుల వద్ద వైన్‌షాపులను తొలగించాలని అధికారులకు వినతి



**భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 31(జనం సాక్షి):** పట్టణ ప్రధాన రహదారి మరియు చౌరస్తా వద్ద ఉన్న వైన్ షాపులను తొలగించాలని స్థానిక తహసిల్దార్‌కు, ఎంపీడీవో కు మున్సిపల్ కమిషనర్ కు నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. పట్టణ కేంద్రంలో గల మద్యం దుకాణాల వల్ల ప్రజలకు అనేక రకాల అసౌకర్యాలు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ జామ్‌లు, అక్రమ పార్కింగ్‌లు, రోడ్డుకి ఇరువైపులా వాహనాలు నిలిపివేయడం వలన మహిళలు, విద్యార్థులు, వ్యాపారస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ దేశ విదేశాల నుండి పర్యాటకులు భూదాన్ పోచంపల్లికి వస్తుంటారని వారికీ ఇబ్బంది కల్గకుండా వైన్ షాపులను పట్టణానికి కొంత దూరంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం గౌరవ సలహాదారు సారా బాలయ్య గౌడ్ ,అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు , గౌడ సంఘం అధ్యక్షులు గుణిగంటి మల్లేష్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు కొయ్యడ నరసింహ గౌడ్, పోనామోని శ్రీశైలం, నేతాజీ యువజన సంఘం ఉపాధ్యక్షులు డబ్బికార్ సాహెష్, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, బొడిగె లింగం,రెడ్డి సంఘం నాయకులు గొంగిడి సుదర్శన్ రెడ్డి, వంగూరి రాజు, రమేష్ గౌడ్, గంజి అంజయ్య, పూల నరసింహ, కండె విజయ్, రచ్చ అంజయ్య, పువనం శ్రీను, గుణంగారి వెంకటరెడ్డి, గుండు పాండు తదితరులు పాల్గొన్నారు.